విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 21 జూన్ 2024 8పేజీలు

శ్రీవారి మెట్టు నడక మార్గంలో స్కాన్ చేసిన టోకెన్లు ఉంటేనే

శ్రీవారి దర్శనం : టీటీడీ

విశాలాంధ్ర - చంద్రగిరి: శ్రీవారి మెట్టు మార్గంలో 1200వ మెట్టు వద్ద దివ్య దర్శనం టోకెన్ స్కానింగ్‌ను టీటీడీ పునఃప్రారంభించింది. ఇందుకు సంబంధించిన ట్రయల్ రన్ గురువారం నిర్వహించారు. శ్రీవారి మెట్టు వద్ద దివ్య దర్శనం టోకెన్లు తీసుకున్న భక్తులు శుక్రవారం నుండి విధిగా 1200వ మెట్టు వద్ద స్కానింగ్ చేయించుకోవాలని టిటిడి అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. లేకుంటే గతంలో ఆచరణలో ఉన్నట్లుగా దివ్య దర్శనం టోకెన్లు కలిగి స్కాన్ చేసుకోని భక్తులను దర్శన క్యూ లైన్లలో అనుమ తించరు. కావున భక్తులు ఈ మార్పును గమనించి

2

నీట్ ,యుజిసి నెట్ పేపర్ లీకేజీల నిర్లక్ష్యానికి కేంద్ర విద్యా శాఖ మంత్రి

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి

అఖిల భారత విద్యార్థి సమాఖ్య చిత్తూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక గాంధీ విగ్రహం వద్ద నీట్ యూజీసీ నెట్ పరీక్ష పేపర్ లీకేజీలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె శివారెడ్డి మాట్లాడుతూ... నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన పరీక్ష ఫలితాలలో దేశవ్యాప్తంగా 67 మంది విద్యార్థులకు 720 మార్కులకు 720 రావడం అందులో ఆ ఆరుగురు విద్యార్థులు హర్యానాలోని ఒకే సెంటర్ కి సంబంధించి రావడం వెనుక బీహార్ కు చెందిన ముఠా ఒక్కొక్క విద్యార్థి దగ్గర నుండి 30 లక్షలు వసూలు చేసి దొరికిన కూడా వారిని ఇంతవరకు అరెస్టు చేయకపోవడం దుర్మార్గం.

వార్త మెయిన్‌లో

పల్లె పడకేసింది...?!

పాలసముద్రంలో డయేరియా - 90మంది ఆసుపత్రి పాలు

జాతరలో అంబలి తాగడం వల్లే అని... - పర్యవేక్షణ కు వచ్చిన డిపిఓ లక్ష్మీ

- ఆందోళన అవసరం లేదు - పిహెచ్సి వైద్యులు మోహన్ కృష్ణ

- అత్యవసర సేవలకు సహకరిస్తాం : భీమినేని చిట్టిబాబు నాయుడు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: జాతర తెచ్చిన తంటా.అంబలి తాగి ,వాంతులు విరేచనాలు చోటుచేసుకుని ఆసుపత్రి పాలైన ఘటన పాలసముద్రం మండలం లో చోటు చేసుకుంది.గంగాధరనెల్లూరు నియోజకవర్గం పాలసముద్రం మండల కేంద్రం,బీసీ కాలనీ లో మంగళవారం అమ్మవారి జాతర కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో అమ్మవారికి మొక్కులు తీర్చుకునే క్రమంలో సద్దిఅంబలి భక్తులు తాగడం జరిగింది.అయితే అదే రోజు అర్ధ రాత్రి నుంచి చాలా మందికి విరేచనాలు,వాంతులు చోటుచేసుకున్నాయి. దీంతో 90 మంది స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో చికిత్సపొందుతున్నారు.వీరిలో 35 మందికి డయేరియా ఎక్కువగా ఉన్నట్లు సమాచారం.సమాచారం తెలుసుకున్న జిల్లా పాలనాధికారి జిల్లా పంచాయితీ అధికారులను,వైద్యాధికారుల ను అప్రమత్తం చేశారు.ప్రత్యేక వైద్యం అందించాలని ఆదేశాలు ఇచ్చారు.ఈ క్రమంలో జిల్లా పంచాయితీ అధికారి లక్ష్మీ,ప్రత్యేక వైద్యులు శ్రీవాణి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం కు చేరుకుని రోగుల పరిస్థితి ని పరిశీలించారు.స్థానిక మండల స్థాయి అధికారుల సమన్వయంతో తాగునీరు, ఆహారం,తదితరాలు సేకరించి పరీక్షల కోసం పంపారు. సాయంత్రం వరకు రోగుల ఆరోగ్య పరిస్థితి పైనే దృష్టి సారించి వైద్యసేవలు అందించారు. అంబలి వల్లే డయేరియా:మెడికల్ అఫిసర్ మోహన్ కృష్ణ జాతర సందర్భంగా స్థానికులు తాగిన అంబలి వల్లే విరేచనాలు, వాంతులు చోటు చేసుకున్నట్లు ప్రాథమికంగా గుర్తించామన్నారు.తాగునీరు డైరెక్ట్ పంపింగ్ ద్వారా నీటిసరఫరా వుండడం వల్ల నీరు కలుషితమయ్యే అవకాశం లేదన్నారు.అలాగే మాంసాహారం తిన్న వారిలో కాకుండా అంబలి తాగిన వారిలోని డయేరియా

2లో

కల్పవృక్ష వాహనంపై శ్రీ రాజమన్నార్ అలంకారంలో

శ్రీ పసన్న వేంకటేశ్వరుడు

విశాలాంధ్ర - తిరుపతి : అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మో త్సవాల్లో నాలుగో రోజైన గురువారం ఉదయం శ్రీ రాజమన్నార్ అలంకారంలో

2లో

శ్రీవారి దర్శనం

(మొదటి పేజీ తరువాయి) తదనుగుణంగా దర్శనానికి రావాలని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది. గతంలో శ్రీవారి మెట్టు ముఖ ద్వారం వద్దనే టోకన్లు జారీచేస్తుండటంతో భక్తులు టోకెన్లు కట్టించుకుని తిరిగి అలిపిరి చేరుకొని బస్సుల ద్వారా తిరుమల చేరుకొంటుండటం దళారులు తిరుపతి నుండి భక్తులను శనివారం మెట్టు వద్ద టోకెన్లు కట్టించి తిరిగి వారిని అలిపిరి బస్టాండ్‌కు చేర్చి వారి వద్ద నుండి భారీగా డబ్బులు వసూ లు చేస్తుండేవారు. ఇదే అదునుగా భావించి ఆటోవాలా లు భక్తులు నుండి భారీగా బాడుగ వసూలు చేస్తూ పబ్బం గడుకునేవారు. ప్రభుత్వం మారటంతో పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. దీంతో అటు దళారులకు ఇటు ఆటోవాలాలకు చెక్ పడి భక్తులు కాలినడకన వెళ్లే వారికి టోకన్ల ద్వారా శ్రీవారి దర్శన భాగ్యం కలగనుంది.

పల్లె పడకేసింది...?!

(మొదటి పేజీ తరువాయి) లక్షణాలు ఎక్కువగా ఉన్నాయన్నారు.ప్రస్తుతానికి 35 మందికి చికిత్స అందిస్తున్నామని అన్నారు.ఏదేని ఇబ్బందులు ఎదురైతే అన్ని విధాలా అత్యవర ఏర్పాట్లు సిద్ధం చేసుకుని ఉన్నామని తెలిపారు. అత్యవసర సేవలకు సహకరిస్తాం:భీమినేని చిట్టిబాబు నాయుడు: డయే రియా బాధితులకు అత్యవసర,మెరుగయిన వైద్య సేవలకు తనవంతు సహకరిస్తామని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబు నాయుడు అన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల పరిస్థితి పై అరా తీశారు.డయేరియా బాధితులను పరామర్శించారు.

శ్రీ పసన్న వేంకటేశ్వరుడు

(మొదటి పేజీ తరువాయి) శ్రీనివాసుడు కల్పవృక్ష వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 8 నుండి 9 గంటల వరకు స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవా యిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకు న్నారు. శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడు నాలుగో రోజు ఉదయం కల్పవృక్ష వాహనంపై దర్శనమిస్తూ కల్పవృక్షం ఇవ్వలేని ధర్మమోక్షాల్ని కూడా నేను అనుగ్రహిస్తానని నిరూపిస్తున్నారు. కల్పవృక్షాలు లోకాతీతమైన ఏ ఫలాన్నయినా ఇస్తాయి. ఇవి కోరుకునేవారి తెలివిని బట్టి లభిస్తాయి. ఈనాటి వాహనమైన కల్పవృక్షం ఐదు కల్పవృక్షాల ఏకరూపం. అన్ని కల్పవృక్షాలిచ్చే ఫలాలు శ్రీవారే ఇస్తారు. శ్రీదేవి, భూదేవి ఇహలోక ఫలాలిస్తారు. శ్రీవారు దివ్యలోకఫలాలు, ముక్తిని ప్రసాదిస్తారు. కనుక కల్పవృక్ష వాహనోత్సవ సేవ ఇహపరఫల ఆనందదాయకం .అనంతరం ఉదయం 10 గంటల నుండి స్వామి, అమ్మవార్లకు వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరి నీళ్లతో అభిషేకం చేశారు.అనంతరం సాయంత్రం 4:30 నుండి 6:30 గంటల వరకు శ్రీవారి కల్యాణోత్స వం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు సర్వభూపాలవాహనంపై శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారు భక్తులకు దర్శనమివ్వను న్నారు.వాహన సేవలో ఆలయ ఏఈవో రమేష్, సూపరింటెండెంట్ శ్రీవాణి, కంకణభట్టార్ సూర్యకుమార్ ఆచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రామకుప్పం : తెలుగుదేశం పార్టీ అధినేత జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను ఆపార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ని అన్నా క్యాంటీన్ లో కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు అనంతర ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించిస్తూ శు భాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా అనంతరం నిరుపేదలకు అన్నా క్యాంటీన్లో నారా భువనేశ్వరి జన్మదినం సందర్భంగా మధ్యాహ్న భోజనం తో పాటు ప్రత్యేకంగా మిఠాయిలు వడ్డించారు పెట్టారు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామి, ఆంజనేయ రెడ్డి, సీతాపతి, రామకృష్ణప్ప, చలపతి, చిన్నికృష్ణ , నియాజ్ అహ్మద్, విజయ్ కుమార్ రెడ్డి, మహమ్మద్ రఫీ, మనోహర్, ఆదిల్ బాషా , మెకానిక్ చాంద్ బాషా, సతీష్ , తదితరులు పాల్గొన్నారు .

ప్రైవేట్ స్కూల్లో ఫీజుల వివరాలు నోటీసు బోర్డులో పెట్టాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా కో కన్వీనర్ మున్నా

విశాలాంధ్ర - పుంగనూరు: ఏఐఎస్ఎఫ్ జిల్లా కో కన్వీనర్ మున్నా గురువారం రోజున మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు పున ప్రారంభం కావడంతో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ఇష్టానుసారంగా అధిక ఫీజులు విద్యార్థుల నుండి వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు విద్యార్థులకు బుక్కులను సైతం అధిక ధరలకు విక్రయిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాట మారుతున్నారన్నారు రాష్ట్ర ప్రభుత్వ నిబంధన మేరకు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఫీజులు వసూలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు అంతేగాక ఫీజుల వివరాలను ఎప్పటికప్పుడు నోటీసు బోర్డులో పొందుపరచాలన్నారు లేని పక్షాన విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి అధిక ఫీజులు వసూలు చేసే పాఠశాలల ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపడతామన్నారు ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు చొరవచూపి అధిక ఫీజులు వసూలు చేసే పాఠశాలలపై చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు.

రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కి శుభాకాంక్షలు తెలిపిన రెడ్డివారి గురవారెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాష్ట్ర ఆర్థిక శాసన సభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్‌కి టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి ముక్కంటి తీర్థ ప్రసాదలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక శాసన సభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్‌ని ఆంధ్రప్రదేశ్ శాసనసభలో వారి చాంబర్ నందు రెడ్డి వారి గురువారెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

విశ్రాంత అధ్యాపకులు కన్ను మూత..

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం ఇరికిపెంట కు చెందిన

విశ్రాంత పి. ఈ. టి.అధ్యాపకులు వెంకట రామ నాయుడు గురువారం కన్ను మూశారు.ఈ యన జిల్లా లో పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేశారు.ఈయన పని చేసిన పాఠశాల లో ని విద్యార్థులు క్రమశిక్షణ కు మారుపేరు.ఈయన విద్యార్థుల ను జిల్లా మరియు రాష్ట్ర పరిధిలో కూడా ఆటల పోటీలలో పాల్గొన్న ట్లు రికార్డుల ద్వారా తెలిసింది.ఈయన పని చేసిన పాఠశాల లలో క్రమశిక్షణ తో చదివి ఎన్నోఉన్నత శిఖరాలను అందుకున్నారు.మండలం లోని పలువురు అధ్యాపకులు మరియు రాజకీయ నాయకులు పార్థివ దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ యన అంత్యక్రియలు శుక్రవారం ఇరికిపెంట స్వగృహంలో నిర్వహిస్తారని కుటుంబ సభ్యులు తెలిపారు.

జాతీయ బాలల పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలోని వివిధ రంగాల్లో ప్రతిభ కనబరచిన 5 నుంచి 18 ఏళ్లలోపు వయస్సు కలిగిన బాలల నుంచి జాతీయ బాలల పురస్కారాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారిణి యస్. నాగ శైలజ తెలిపారు. సామాజిక సేవ, సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణం,విద్య, ధైర్య సాహసాలు, క్రీడలు, కళలు సాహిత్యం, సంస్కృతి, సంగీతం,నృత్యం, పెయి ంటింగ్, నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాలు,నాయకత్వ లక్షణాలు వంటి అంశాల్లో రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన బాలలు జూలై 31 వ తేదీ లోపు వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.కేంద్ర కమిటీ ద్వారా ఎంపికైన బాలలకు రాష్ట్రపతి చేతుల మీదుగా జనవరి - 2025 లో బహుమతితో పాటు జ్ఞాపిక, ప్రశంసా పత్రము అందజేస్తారని ఎస్. నాగ శైలజ తెలిపారు.

ప్రసాదరావు సేవలు సమాజానికి అవసరం

- ఐటిజీవోఏ సభ్యులు

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు పార్లమెంటు సభ్యునిగా రెండు లక్షల 20 వేలకు పైబలుకు మెజారిటీతో గెలుపొందిన దగ్గుమళ్ళ ప్రసాదరావు సేవలు సమాజానికి అవసరమన్నారు ఇన్కమ్ టాక్స్ గెజిటెడ్ అసోసియేషన్ సభ్యులు. కర్ణాటక, గోవా యూనిట్ ఆధ్వర్యంలో గురువారం గోవాలో ఇన్కమ్ టాక్స్ గెజిటెడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఓ సమావేశానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన్ను కర్ణాటక, గోవా యూనిట్ కి సంబంధించిన ఇన్కమ్ టాక్స్ గెజిటెడ్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించి, ఐ ఆర్ ఎస్ ఆఫీసర్ గా దేశానికి అందించిన సేవలను,దగ్గు మళ్ళ ప్రసాదరావు గారి సామాజిక స్ఫూర్తిని కొనియాడారు. సమర్థవంతమైన ఆఫీసర్ గాప్రసాద్ రావు పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని, ఈ నేపథ్యంలో చిత్తూరు పార్లమెంట్ ప్రజలు ఆయన్ను భారీ మెజారిటీతో గెలిపించి, చిత్తూరు ఉమ్మడి జిల్లాలకు సేవలందించే అవకాశం కల్పించడం అభినందనీయం అన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి నా కక్షిదారురాలు తిరుపతి జిల్లా మరియు తిరుపతి రూరల్ మండలం అవిలాల డి.నెం.0-1, పంచాయతీ ఆఫీసు దగ్గర కాపురముండు పి.కరుణాకర్‌రెడ్డి గారి భార్య పి.నాగవేణి తేది. 08.09.2020 తన ఇంటి నుండి పద్మావతిపురంలోని జిరాక్స్ షాపుకు వెళ్ళినపుడు తన ఇంటికి సంబంధించిన డాక్యుమెంట్ నెం.583/2019, తిరుపతి రూరల్ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిష్టర్ కాబడిన డాక్యుమెంట్ తేది.08.09.2020న దారిపాయినది. ఎంత వెతికిన దొరకలేదు. అందుపై మీసేవా ద్వారా 02.10.2020 పిర్యాదు చేయడం జరిగినది. నా కక్షిదారులు తిరుపతి అర్బన్ పోలీసు శాఖకు దారిపోయిన డాక్యుమెంట్ వెతకవలసినదిగా కోరియున్నారు. సదురు తిరుచానూరు పోలీసువారు డాక్యుమెంట్ దొరకలేదని సర్టిఫికేట్ నెం.1520139021020 తేది. 02.10.2020 వ తేదీన సర్టిఫికేట్ ఇచ్చియున్నారు. కావున సదరు డాక్యుమెంట్ ఎవరికైన దొరికిన ఎడల నాకు గాని పై కనిన అడ్రస్సుకు గాని ఇవ్వవలసినది. అట్లు కాకుండా సదరు డాక్యుమెంట్ ద్వారా ఎవరైననూ ఎలాంటి క్రయ, విక్రయ అగ్రిమెంట్స్ అడమాను తనఖాలు చేసిన యెడల అట్టివి చట్టరీత్యా చెల్లనేరవు అట్టివారిపై నా క్లయింటు తీసుకొను సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని హెచ్చరించడమైనది. సదరు ఒరిజినల్ డాక్యుమెంట్ బదులు సకలు కాఫీలు ద్వారా స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, తిరుపతి మెయిన్ బ్రాంచ్ తిరుపతి. బ్రాంచ్ కోడ్ 00933 నందు 32 లక్షలు లోను తీసుకొనుటలో ఎవరికైనా ఏలాంటి అభ్యంతరములు ఉన్న యెడల సదరు ప్రకటన వెలువడిన రోజు నుండి 7 రోజులలోగా నా క్లయింట్‌కు గాని లేదా క్రింద అడ్రస్సుకు గాని లిఖిత పూర్వకంగా అభ్యంతరము తెలుపుకొనవలసినది. ఆ తరువాత వచ్చు అభ్యంతరములు తీసుకోబడవు.

షెడ్యూలు: చిత్తూరు డి., శ్రీ బాలాజి రి.డి. తిరుపతి, తిరుపతి రూరల్ సబ్ డి., తిరుపతి రూరల్ మండలం, 2వ వార్డు దళితవాడ రెసిడెన్షియల్ ఏరియా, నెంబరు 49 అవిలాల గ్రామ లెక్కదాఖలా సర్వే నెం.397/2లో తుడా, తిరుపతి వారిచే D.S.L.R.S సంఖ్య 6023/2012 తేది. 17.07.2012గా క్రమ బద్ధీకరించబడిన (L.R.S కాబడిన) ఖాళీ జాగాకు హద్దులు కొలతలు వివరం **తూర్పు:** సరోజమ్మ గారి జాగా, **పడమర:** గుజ్జిం ప్రమీలమ్మ గారి జాగా, **ఉత్తరం:** సరోజమ్మ గారి జాగా, **దక్షిణం:** 30 అడుగులు వెడల్పు గల రోడ్డు ఈ హద్దుల మధ్యన **తూర్పు-పడమర:** 18 అడుగులు, **ఉత్తరం-దక్షిణం:** 60 అడుగులు మొత్తం 1080 చ॥అ॥ లేదా 120 చ॥గ॥ లేదా 30 అంకణములు గల జాగా పూరా విక్రయం.

కంచి ప్రవీణ్‌కుమార్, అడ్వకేట్

84, యావదకాలనీ, ఆర్.సి.రోడ్డు, తిరుపతి. సెల్: 9492659383

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 & 204, 2వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సెవ్రి (పశ్చిమ), ముంబై 400015. మహారాష్ట్ర. సిఐఎన్ నం.: U65922MH2005PLC272501

సెక్యూరిటైజేషన్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

వీహెచ్ఎఫ్‌సిఎల్ నుండి పొందిన పరపతి సౌకర్యాల యొక్క వడ్డీని చెల్లించడంలో మరియు అసలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. అందుచేత సదరు పరపతి సౌకర్యాలు నిరర్థక ఆస్తులుగా మారాయని వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ముంబైలోని దాని ప్రధాన కార్యాలయం ద్వారా ఈ క్రింది రుణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులకు నోటీసు జారీ చేయడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద వారికి ఈ నోటీసులు జారీ చేయబడ్డాయి, అయితే అవి వారికి అందజేయబడక తిరిగి వచ్చినందున బహిరంగ నోటీసు మార్గంలో వారికి దీని గురించి తెలియజేయడమైనది.

రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎక్కౌంట్ నం.	సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి	తనఖాపెట్టబడిన ఆస్తి యొక్క వివరాలు
ఓబుల్ రెడ్డి డి (రుణగ్రహీత), అనురాధ డి (సహ-రుణగ్రహీత) LP0000000011449	24-మే-24/ తదుపరి వడ్డీ మరియు దానిపై చార్జిలతో 23-మే-24 నాటికి రూ.1690521/-	సర్వే నం.285, డి.నం.1-3, (ట్యాక్స్), అసెస్‌మెంట్ నం.47, గుర్రంకొండ నుంచి గాలివీడు రోడ్డు యొక్క తూర్పు పక్కన, ఆయిల్ మిల్ మరియు రైస్ మిల్ దగ్గర, సిద్ధవరం గ్రామం మరియు పంచాయతీ, కెజిబివి స్కూల్ దగ్గర, ఆంధ్రప్రదేశ్-517305. మొత్తం 1610 చదరపు అడుగులు లేదా 178.9 చదరపు గజాలు లేదా 149.730 చదరపు మీటర్ల ఖాళీ స్థలం. హద్దులు: ఉత్తరం: విక్రేత స్థలం, దక్షిణం: తంబాలపల్లి సాహెబ్ పీర్ ఇల్లు, తూర్పు: ఆయిల్ మిల్ మరియు రైస్ మిల్లు కాంపౌండ్ గోడ, పడమర: రోడ్డు.

నోటీసు సర్వీసుకు ప్రత్యామ్నాయంగా ఈ చర్యలు తీసుకోబడును. ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తం బకాయిలు చెల్లించవలెనని పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (ఎక్కడైనా వర్తించే చోట)కు సూచించడమైనది. విఫలమైన పక్షంలో ఈ నోటీసు తేదీ నుంచి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి. దయచేసి పేర్కొన్న నోటీసు సెక్షన్ 13(13) ప్రకారం రుణగ్రహీతలకు/గ్యారంటీదారులకు/ తనఖా పెట్టిన ఆస్తిని విక్రయించరాదని/లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని తెలియజేసిందని తెలియజేయండి.

చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం పైన పేర్కొన్న తనఖాపెట్టిన ఆస్తిని విక్రయించరాదని/లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని రుణగ్రహీతలకు/ హామీదారులకు/ తనఖాదారులకు తెలియజేసినట్లు కూడా దయచేసి పేర్కొన్న నోటీసును భావించవలెను.

తేదీ: 21.06.2024
ప్రదేశము: చిత్తూరు

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన లిమిటెడ్

తిరుమలకు పాదయాత్ర

విశాలాంధ్ర- గంగవరం : మండలం లోని చౌడిరెడ్డిపల్లి బత్తనపల్లి, మిట్టమీద కురప్పల్లి గ్రామాలకు చెందిన 110 మంది భక్తులు గురు వారం తిరుమల కు పాదయాత్రగా ఉదయం ప్రారంభించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా కాలినడకన తిరుమలకు మా గ్రామస్తులందరూ వెళతామని ,గోవింద నామస్మరణలతో, పండరి భజనలతో, మూడు రోజులపాటు మా యాత్ర కొనసాగుతుందని, తిరుమలకు ఆదివారం చేరుకుంటామని, మా సొంత ఖర్చులతో, మా గ్రామస్తులు అందరూ కలిసి చందాలు వేసుకొని, పాదయాత్ర కొనసాగుతోందన్నారు. ఈ ఏడు వర్షాలు బాగా పడి, పంటలు బాగా పండాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ శ్రీనివాసుని ప్రార్థిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో చౌడిరెడ్డిపల్లి, బత్తనపల్లి, కురపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

మొక్కలే ప్రాణ దాతలు

విశాలాంధ్ర- గంగవరం : పలమనేరు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది సహకారం తో గంగవరం మండలం జి.ఎల్.ఎస్.ఫామ్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల యందు గురువారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు సుబ్రమణ్యం పిళ్లై, కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన దృష్ట్యా మొక్కలు నాటడం వల్ల సులభంగా బ్రతికి మొక్కలు పెంపు అవుతాయన్నారు. మామడుగు నర్సరీ నుండి మొక్కలు అందజేసిన అటవీ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖాధికారి శివన్న, పలమనేరు పరిరక్షణ సమితి గౌరవాధ్యక్షులు ఆనందబాబు, సేవారత్న శ్రీపురం సీతారామయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెంగప్ప, ఉపాధ్యాయులు ప్రతాప్, పట్టాభి, దుర్వాసులు, రమణ, మల్లిచెట్ల దేవేంద్ర పి పి ఎస్ సభ్యులు విజయకుమార్, పొన్నుడి, దొరస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రెవెన్యూ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో శివయ్య అధ్యక్షతన మండల రెవెన్యూ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు రెవెన్యూ దినోత్సవం పురస్కరించుకొని రిటైర్డ్ ఎమ్మార్వోలు రెడ్డప్ప వాల్మీశ్వర్ శర్మ మనోహర్ ను శలువతో ఘనంగా సన్మానించారు రెవెన్యూ సిబ్బంది ఒకరికొకరు సీట్లు తినిపించుకుని దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మార్వో శివయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల రెవెన్యూ దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు రెవెన్యూ వ్యవస్థ ఏర్పడడం వలన ఎంతోమంది కి ఉద్యోగ అవకాశాలు రావడంతో పాటు రాష్ట్ర రైతులకు ఈ వ్యవసాయ ఎంతగానో ఉపయోగపడిందన్నారు నేటి సమాజం వ్యవస్థ పట్ల నీతి నిజాయితీగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.

మండల జనరల్ ఫండ్ నిధులు కోటి 36 లక్షల స్వాహా

విశాలాంధ్ర - పుంగనూరు: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల జనరల్ ఫండ్ నిధులు స్వాహా పై గురువారం రోజున ఎంపీడీవో వెంగ మునిరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ కు సంబంధించిన 2002 2003 కు సంబంధించిన మండల జనరల్ పండు నిధులు కోటి 36 లక్షల 68 వేల 668 రూపాయలు మండల ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న సునీల్ ప్రభుత్వ ఖాతా నుండి తన సొంత ఖాతాకు నిధులు మళ్లించుకుని స్వాహా చేయడం జరిగిందన్నారు ఈ అంశంపై మండల పరిషత్ ఏవో రాజేశ్వరి జిల్లా పరిషత్ కార్యాలయం సీఈఓ గారికి లేఖ రాయడం జరిగిందన్నారు ఈ లేఖ మేరకు జిల్లా పరిషత్ సీఈవో మేడం జరిగిన నిధులు స్వాహా పై విచారణ జరపాలని కోరడం జరిగిందన్నారు ఈ అంశంలో నిర్లక్ష్యం వహించిన అధికారులకు షోకేజ్ నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు అదేవిధంగా నిధులు స్వాహా చేసి పారిపోయిన సునీల్ పై కేసు నమోదుకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు అతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరాము పూర్తి వివరాలు విచారణ అనంతరం తెలియజేస్తామన్నారు.

బలిజ సేన జీడి నెల్లూరు ఇంచార్జ్ గా పి. ఇందిరేష్

విశాలాంధ్ర - కార్వేటినగరం : బలిజ సేన గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇంచార్జ్ గా రాష్ట్ర బలిజసేన అధ్యక్షులు ఆర్వేట్ కృష్ణప్రసాద్ నియమించినట్లు పి. ఇందిరేష్ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించినందుకు ఆర్వేట్ కృష్ణ ప్రసాద్కు కృతజ్ఞతలు తెలియజేశారు. తాను బలిజ సేనకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఇందిరేష్ నియామకం పట్ల డాక్టర్ వసుపులేటి హరిప్రసాద్, జనసేన ఇంచార్జ్ పొన్న యుగంధర్, రామిశెట్టి రాజశేఖర్, బిగల రమేష్,దయానిధి,వరదాం, తిరుపతి జిల్లా అధ్యక్షులు చెరుకుల నీలాద్రి, ప్రకాష్ పలువురు హర్షం వ్యక్తం చేశారు.

డప్పింగ్ యార్డ్ ఇసుక దోపిడీకి ప్రయత్నాలు

- సీజ్ చేసిన ఇసుకను తీసుకు వెళ్ళుటకు ప్రయత్నం
- అనుమతులు ఇచ్చారంటూ అర్ధరాత్రి దోపిడికి ప్రయత్నం
- అధికారులు నిరాకరించడంతో వేను తిరిగిన ఓ పార్టీ నాయకుడు

విశాలాంధ్ర - దొరవారి సత్రం : వైయస్సార్ ప్రభుత్వం ఇసుకను నదులు, కాలవలనుండి ఇసుకను డంపింగ్ యార్డ్ లకు తరలించి అక్కడనుండి చుట్టుపక్కల వారికి ఇసుకను అమ్మేవారు. అయితే వైయస్సార్ ప్రభుత్వం పడిపోతానే ఆ డంపింగ్ యార్డ్ లో ఉన్న వేల టన్నుల ఇసుకను అధికారులు సీజ్ చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుండి ఇసుక తరలిపోకుండా రెవెన్యూ పోలీస్ అధికారులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. దొరవారి సత్రం మండల పరిధిలోని నేతాజీ నగర్ సమీపంలో ఉన్న ఇసుక డంపింగ్ యార్డ్ లో సుమారు 27 వేల టన్నుల ఇసుకను అధికా రులు సీజ్ చేశారు. అప్పటినుండి ఆ ఇసుక ఎవరు కూడా తీసుకోకుండా అక్కడ రెవిన్యూ , పోలీస్ అధికారులకు డ్యూటీలను వేసి డంపింగ్ యార్డ్ కు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేనిదే ఈ ఇసుకను తరలించకూ డదని తాసిల్దార్ ప్రసాద్ అధికారులకు ఆదేశించాడు. కోట్ల రూపా యలు విలువ చేసే ఇసుకను తరలించుటకు కొందరు నాయకులు సతమత ప్రయత్నం చేస్తున్నారు. ఓవైపు డంపింగ్ యార్డ్ లో ఉన్న ఇసుకను సీజ్ చేసినన్నారు మరోవైపు ప్రభుత్వం నుండి ఎలాంటి స్పష్టత రాలేదు. అయినా సరే దీనిని ఆసరాగా చేసుకున్న కొందరు ఈ ఇసుకను అమ్మేసి కోట్లు రూపాయలను దోచుకోవాలని ప్రయ త్నాలు చేస్తున్నారు.అయితే బుధవారం రాత్రి గూడూరు చెందిన కొందరు డంపింగ్ యార్డ్ వద్దకు వచ్చి ఇసుక తీసుకెళ్లటకు పలు ప్రయత్నాలు చేశారు. మాకు అనుమతులు ఇచ్చారు ఇసుక తీసుకె ళ్లమంటూ విటాములు, టిప్పర్లు తీసుకురావడంతో అధికారులు అడ్డుకున్నట్లు సమా చారం. అయితే అక్కడ నుంచి ఇసుకను ఖచ్చి తంగా తీసుకోవాలని శతవిధాలుగా ప్రయత్నాలు చేశారు. ఆ సమ యంలో ఉన్నత అధికారులు ఫోన్ స్పందించకపోవడంతో ఇసుక డంపింగ్ యార్డ్ వద్ద అధికారులు వారిని తిప్పి పంపించే శారు. ఏదేమైనా డంపింగ్ యార్డ్ లో సీజ్ చేసి ఉన్న కోట్ల రూపాయలు విలువ చేసే ఇసుకను దోపిడీ చేయుటకు పలువురు పలు ప్రయ త్నాలు చేస్తున్నారు. డంపింగ్ యార్డ్ లో సీజ్ చేసి ఉన్న ఇసుకను అక్రమంగా తరలి పోకుండా అధికారులు గట్టు బందోబస్తు నిర్వహి స్తారా? నాయకుల ఒత్తులకు వంగి వదిలేస్తారా వేచి చూడాలి.

కౌన్సిలర్లు బలవంతంగా రాజీనామా చేయించారని వాలంటీర్లు కమిషనర్ కు ఫిర్యాదు

విశాలాంధ్ర -పుంగనూరు:-మున్సిపల్ పరిధిలో పనిచేసే వాలంటీర్లు ఎన్నికల ముందు రాజీనామా చేసిన వారు తమను విధుల్లోకి తీసుకోవాలని గురువారం రోజున మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టి తమను బలవంతంగా వైయస్సార్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు రాజీనామా చేయించారని మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డికి ఫిర్యాదు చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు ఎటువంటి సంబంధం తమకు లేదన్నారు ప్రజా సేవే పరమ వాదిగా భావించి వార్డు పరిధిలో పనిచేశామన్నారు కానీ వైయస్సార్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు తమను బలవంతంగా రాజీనామా చేయించడం జరిగిందన్నారు దీనివలన తమకున్న బ్రతుకు తెరువు పోయి తీవ్ర ఇబ్బంది పడుతున్నామన్నారు మాపై దయవుంచి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరల మమ్మలను వాలంటీర్లుగా విధులకు తీసుకోవాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం మాపైన కాకుండా మమ్మల్ని బలవంతంగా రాజీనామా చేయించిన కౌన్సిలర్ల పై చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు.

బడిలోనే పిల్లలకు భద్రత

బడి ఈడు పిల్లలను బడులలో చేర్పించడమే లక్ష్యం డి ఈ ఓ దేవరాజులు

విశాలాంధ్ర - కార్వేటినగరం : బడిలో విద్యార్థుల భవితకు వెలుగవుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి సి దేవరాజులు అన్నారు. కార్వేటి నగరంలోని ఎంఈఓ కార్యాలయంలో గురువారం జరిగిన విద్యా సదస్సులో డి ఇఓ దేవరాజులు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు జూన్ 13వ తేదీ నుండి జులై 12వ తేదీ వరకు ప్రభుత్వము నేను బడికి పోతా అనే కొత్త కార్య క్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. 6 నుంచి 14 సంవత్సరాల పిల్లలందరూ బడుల లోనే ఉండాలని. బడి మానేసిన పిల్లలను తిరిగి బడులలో ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. అందుకు ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీలు, సీఆర్పీలు, విద్యార్థులు తల్లిదండ్రులు కలిసి బడి ఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలన్నారు. వారితో విద్యార్థులది బంగారు భవిష్యత్తు అన్నారు. అలాగే ఎంఈఓ 1 విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో విద్యార్థులకు నాణ్య మైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి నూరు శాతం పిల్లలు పాఠశాలలకు వచ్చేలా చర్యలు తీసుకోవడం అందరి బాధ్యత అన్నారు. అనంతరం ఎంఈఓ 2 మనోజ్ కుమార్ మాట్లాడుతూ పిల్లలను పనిలో పెట్టుకోవడం నేరమని వారందరూ బడిలోనే ఉండాలన్నారు. అనంతరం డిఇఓ దేవరాజులను ఎంఈఓ లు ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎంలు, యూపీ పాఠశాల హెచ్ఎంలు, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

జగన్ మోహన్ రెడ్డి ఈవీఎంలపై

అసత్యాలు మాట్లాడడం నీకు తగునా!

విశాలాంధ్ర - పుంగనూరు: అయూబ్ ఖాన్, బీజేపీ రాష్ట్ర మైనారిటీ మోర్చా నాయకులు ప్రజాస్వామ్యం లో ఓటమిని అంగీకరించకుండా ఇలా రెండు నాలుకల ధోరణితో మాట్లాడడం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి ఎంత మాత్రం తగదని బిజెపి రాష్ట్ర మైనారిటీ మోర్చా నాయకులు అయూబ్ ఖాన్ బిజెపి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా అయూబ్ ఖాన్ మాట్లాడుతూ గత ఎన్నికల ఫలితాలు వెలువడినప్పు డు ఈవీయంల లో ఎలాంటి అవకతవకలు జరగవని మీడియా సమావేశంలో చెప్పి, ఇప్పుడు రెండు నాలుకల ధోరణితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు ఎన్నికల కమిషన్ పై విమర్శలు చేయడం దారుణం అన్నారు. దీన్ని బట్టి చూస్తే నాయకత్వం ఏమాత్రం అనిపించకోదని తెలిపారు. జగన్ రెడ్డి చిత్తుచిత్తుగా ఓడిపోయి మతి భ్రమించి ఏం మాట్లాడాలో తెలియక ఈవీఎంల పైన తన ఆక్రోసను వెళ్లగ క్కుతున్నారని ఆరోపించారు. 2019లో వైసిపి గెలిచినప్పుడు ఎంతో చక్కగా ప్రజలు ఓటు వేశారు. వారు ఎవరికి ఓటు వేస్తారో వివి ప్యాక్ లో కనపడుతుందని చెప్పిన ఈ పెద్దమనిషి 2024లో ఆయన పార్టీ చిత్తుచిత్తుగా ఓడిపోయిన సందర్భంగా మాట మార్చి దేశ వ్యతిరేక శక్తులు వైపు మాట్లాడడం చాలా సిగ్గుమాలిన చర్య అని ఇది రెండు నాలుకల ధోరణికి నిదర్శనం అన్నారు. ఈవీఎంల వల్ల ఓడిపోయారని మీరనుకుంటే 2019లో కూడా ఈవీఎంల రిగ్గింగ్ జరిగిందని మీరంటున్నారా జగన్ రెడ్డి అని ఘాటుగా ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓడిపోయిన వెంటనే దేశాన్ని వ్యతిరేకించే వారితో చేతులు కలుపుతున్నారా? గతంలో మీరు గెలిచినప్పుడు ఇదే ఈవీఎంలను మీరు సమర్ధించిన విషయం మర్చిపోయారా? ఈ ఓటమితోనైనా మంచి మనిషిగా మారండి జగన్ రెడ్డి అంటూ హితవు పలికారు. మీకు అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా కూడా లేదు కాబట్టి ఇప్పటికైనా ఆ పరదాలు తొలగించుకొని ప్రజల మధ్యలో తిరిగి ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే మా ఎన్డీఏ సర్కార్ సిద్ధంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మటన్ బాబు రాజా జెట్టి అడ్వకేట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పెళ్లకూరులో రెవెన్యూ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర- పెళ్లకూరు: మండలంలోని రెవెన్యూ కార్యాలయం ఆవరణములో రెవెన్యూ అధికారి కెవిఆర్వి ప్రసాద్ రావు ఆధ్వర్యంలో గురువారం రెవిన్యూ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మురళి రెడ్డి, మండల టిడిపి ప్రెసిడెంట్ సంచి కృష్ణయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా మురళి రెడ్డి మాట్లాడుచూ ఇలాంటి శుభదినాలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని రెవెన్యూ వ్యవస్థలో ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉందని మీరందరూ సమిష్టిగా రైతులకు అందుబాటులో ఉండి సేవలు చేయాలని ఆయన వారిని కోరినాడు.ఈ కార్యక్రమంలో భాగంగా విరామ వీఆర్వోలుచాగనం. రాజగోపాల్, చెంబెడు వేణు రెడ్డి, రైతు నంది మాల హరినాథ రెడ్డిల ను శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు, తాసిల్దార్ ఈ సందర్భంగా మాట్లాడుచూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిపేమని గతంలో పేపర్ కే పరిమితమైన ఈ కార్యక్రమాన్ని ఈ దినం మా రెవిన్యూ కార్యాలయం నందు ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది, సీనియర్ టిడిపి నాయకులు రమేష్ నాయుడు, ప్రసాద్ నాయుడు, వెంకటసుబ్బయ్య , చంద్రారెడ్డిపాల్గొన్నారు.

మొక్కు తీర్చుకున్న గౌరి

టీడీపీ మహిళా కార్యకర్త గౌరీ మోకాళ్లపై తిరుమలకు పయనం

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : కలికిరి మండలం గుట్టపాళెం యల్లంపల్లె కు చెందిన టీడీపీ మహిళా కార్యకర్త గౌరీ మోకాళ్లపై తిరుమలకు పయనం అయ్యారు.4వ సారి సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయడం ,అలాగే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి భారీ విజయం సాధించడంతో మొక్కులు చెల్లించేందుకు మోకాళ్లపై వెళ్లినట్లు ఆమె తెలియజేశారు.ఈ మేరకు శ్రీవారిమెట్టు నడక మార్గం ద్వారా మోకాళ్లపై వెళ్లారు.ఈ కార్యక్రమంలో నాయకులు జనార్ధన్ గౌడ్, మల్లికార్జున గౌడ్, నిజముద్దీన్ ,కె.వి. రెడ్డి, మధు రెడ్డి, జ్ఞానమూర్తి, చిట్టి, విజయకుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సురుటుపల్లి ఆలయ హుండీ ఆదాయం 4,64,468 రూపాయలు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు నియోజవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీపల్లికొండేశ్వర స్వామి ఆలయంలో గురువారం జరిగిన హుండీల లెక్కింపులో 4,64,468 రూపాయలు ఆదాయం వచ్చినట్టు స్థానిక ఆలయ కార్యనిర్వహణ అధికారి కోటి రామచంద్ర రెడ్డి పేర్కొన్నారు.ఇందులో ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన హుండీల ద్వార 4,30,714 రూపాయలు,అన్నదానం హుండీ ద్వారా 33,754 రూపాయలు ఆలయానికి ఆదాయం వచ్చినట్టు ఆయన వివరించారు.ఆలయ ప్రాంగణంలో తిరుపతి డివిజన్ దేవాదాయ శాఖ తనిఖీదారులు పనిరాజశయన వారి పర్యవేక్షణలో ఆలయ కార్యనిర్వహణాధికారి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది హుండీ కానుకలను లెక్కించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు లెక్కింపు కొనసాగింది.కాగా 42రోజులకు గాను ఆలయానికి ఈ ఆదాయం వచ్చినట్టు ఈవో రామచంద్ర రెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమంలో నాగలాపురం పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ విల్సన్ ,కానిస్టేబుల్ ప్రసాద్,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను పరామర్శించిన మంత్రి కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శించారు.తిరుపతి పర్యటనలో ఉన్న మంత్రి కొల్లు రవీంద్ర గురువారం తిరుపతి రూరల్ మండలం, రఘునాథ్ రిసార్ట్స్ లోని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని నివాసానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని ఆయనకు ఘన స్వాగతం పలికారు.మంత్రి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.మంత్రికి పుష్పగుచ్చం అందజేసి దుశ్శాలువతో సత్కరిం చారు.చంద్రగిరి నియోజకవర్గ పరిస్థితులను గురించి మంత్రి అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సహాయసహ కారాలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.30 ఏళ్ల చంద్రగిరి రికార్డును తిరగరాసిన పులివర్తి నానిని మంత్రి కొల్లు రవీంద్ర ప్రశంసించారు.

రాష్ట్ర యస్.టి.సెల్.అధ్యక్షులు దారునాయక్‌కి ఘన స్వాగతం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీ వేంకటేశ్వర స్వామికి మొక్కులు చెల్లించుకునేందుకు తిరుమ లకు విచ్చేసిన రాష్ట్ర యస్.టి.సెల్.అధ్యక్షులు, మాజీయస్.టి. కార్పొరేషన్ ఛైర్మన్ యం. దారునాయక్‌కి తిరుపతి పార్లమెంటు యస్.టి.సెల్. అధ్యక్షులు యం.సుబ్బయ్య ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంచేపట్టి, నారా చంద్రబాబునా యుడు ముఖ్యమంత్రి అయిన శుభసందర్భముగా తిరుమలవేంకటేశ్వరస్వామి వారికి మొక్కులు చెల్లించుకునేందుకు రాష్ట్ర యస్.టి.సెల్. అధ్యక్షులు, మాజీయస్.టి. కార్పొరేషన్ ఛైర్మన్ యం.దారునాయక్ కాలి నడకతో తిరుమలకు విచ్చేసి శ్రీవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మొక్కులు తీర్చుకునేందుకు తిరుమలకు దర్శనానికి విచ్చేసిన రాష్ట్ర యస్.టి.సెల్.అధ్యక్షులు, మాజీయస్.టి. కార్పొరేషన్ ఛైర్మన్ యం.దారునాయక్‌కి తిరుపతి పార్లమెంటు యస్.టి.సెల్. అధ్యక్షులు యం.సుబ్బయ్య, రాష్ట్ర యస్.టి.సెల్.అధికార ప్రతినిధి. ఎ.కళావతి. రాష్ట్ర యస్.టి.సెల్.కార్యధర్శి. మనోహర్ నాయక్, యానాదుల మహకూటమి రాష్ట్ర ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు ఘన స్వాగతం పలికారు.

కార్మిక సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి

- ఏఐటీయూసీ నగర ఆఫీస్ బేరర్స్ సమావేశ తీర్మానం

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి నగర ఆఫీస్ బేరర్స్ సమావేశం సోమవారం ఉదయం కేవై రాజా అధ్యక్షతన జరిగిందిఈ సమావేశా నికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథం హాజరయ్యారు ఈ సమావేశంలో తిరుపతి నగ రంలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించడం జరిగింది .కార్మికు లను కలుసుకుం దాం.సమస్యలు తెలుసుకుందాం అన్న కార్యక్ర మానికి రేపటినుండి తిరుపతి నగరంలో శ్రీకారం చుట్టడం జరిగింది తిరుపతి నగరంలో అసంఘటితరంగ కార్మికులు ఎదుర్కొం టున్న అనేక సమస్యలపై నేరుగా కార్మికులను కలుసుకోవాలని వీధివర్తక వ్యాపారులు. హమాలీ కార్మికులు. భవన నిర్మాణ కార్మికులు .ఆటో కార్మికులు టాక్సీ వర్కర్స్ యూనియన్ స్టాండ్ ల వద్దకు వెళ్లి కార్మికులను కలుసుకోవాలని వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకో వాలని వాటికి పరిష్కారం కోసం అధికారులను ప్రజాప్రతిని ధులను నూత నంగా ఎన్నికైన శాసనసభ్యులను కలిసి సమస్యలను వివరించాలని పరిష్కారం కోసం ప్రభుత్వం కార్మికులకు అండగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని కోరాలని సమావేశం తీర్మానించడం జరిగింది. అలాగే జూలై మాసంలో జిల్లాలో కార్మిక వర్గ నాయకత్వం శిక్షణా శిబిరాలను మూడు రోజులపాటు నిర్వహించాలని ఈ శిబిరాలలోకి నాయకత్వాన్ని హాజరయ్యే విధంగా అన్ని నియోజకవర్గాలలో ఏఐటియుసి నాయకత్వం చొరవ చూసుకోవాలని సమావేశం తీర్మానించింది ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ మాట్లాడుతూ గతంలో వైయస్సార్ ప్రభుత్వం లో నాయకులు ఆటో కార్మికుల వద్ద నుండి వీధి వర్తక వ్యాపారస్తులు వద్ద నుండి పెద్ద ఎత్తున దంధాలు వసూలు చేశారని ఆ దందాలను కూటమి నాయకులు శాసనస భ్యులు అధికారులు పార్టీ నాయకులు దందాలను ఆపాలని కార్మికులకు అండగా నిలబడాలని అందుకు శాసనసభ్యులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలవడం జరుగుతుంది అని సమస్యలను వివరించి ప్రభుత్వం వైపు నుండి కార్మికులకు అండగా నిలబడేందుకు ఏఐటీయూసీ చర్యలు తీసుకు ంటుంది అని అన్నారు అలాగే తెలుగు దేశ ప్రభుత్వం కూటమి మేనిఫెస్టోలో కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు అమలుకు దశల భారీగా కార్మికులందరికీ లబ్ధి చేకూరే విధంగా ఏఐటీయూసీ ప్రభుత్వానికి సహకరిస్తుందని కార్మిక వర్గానికి అందరికీ అందే విధంగా కార్మికులకు అండగా ఏఐటీయూసీ నిలబడుతుంది అని అందుకు కార్మిక వర్గం సంపూర్ణ సహాయ సహకారాలు అని ఆయన కోరారు ఇంకాఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి అధ్యక్షులు కే వై రాజా నాయకులు ఎన్ శివ. శ్రీనివాసులు. వెంకటేష్. సురేష్. బాల .మహేంద్ర. కిషోర్. అల్లాబకస్. ప్రమీల .రైల్వే బాల. తదితరులు పాల్గొన్నారు.

యూపీ పాఠశాలలో రద్దు చేసిన మూడు పోస్టులను భర్తీ చేయాలి

ప్రాథమిక పాఠశాల ఒకటి నుండి ఐదు వరకు తల్లితండ్రులు డిమాండ్

విశాలాంధ్ర - కార్వేటినగరం : గత వైసిపి ప్రభుత్వములో యూపీ పాఠశాలలో రెండు స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, ఒక లాంగ్వేజ్ పండిట్ పోస్టులు రద్దు చేయడంతో ప్రస్తుతం ముగ్గురు ఎస్జిటి టీచర్లతో మాత్రమే నడుస్తుందని విద్యార్థుల తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూపీ పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు ఒకటి నుండి ఏడు తరగతులకు బోధించాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇలా ఉండటంతో విద్యార్థుల సంఖ్య కూడా తగ్గిపోతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య జరుగుతుందని అయితే రద్దు చేసిన జీవో 117 తక్షణమే రద్దు పరచాలని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లు చదివింది ప్రభుత్వ పాఠశాలలే అని గుర్తు చేశారు. కావున గత ప్రభుత్వం రద్దు చేసిన ఒకటి ఐదు తరగతులు ప్రాథమిక పాఠశాలగా, ఒకటి ఏడు వరకు యూపీ పాఠశాలగా, ఆరు నుంచి 10 వరకు ఉన్నత పాఠశాలగా ఏర్పాటు చేస్తే మరింత ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం అవుతుందని తెలియజేశారు. గత ప్రభుత్వంలో సరైన అవగాహన లేకపోవడంతో విద్యార్థుల సంఖ్య పాఠశాలలో చాలా తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు, వివిధ ఉపాధ్యాయ సంఘం నాయకులు లోకేష్ బాబును కలిసి వినతి పత్రం అందించనున్నట్లు పేర్కొన్నారు.

రెవెన్యూ శాఖలో 35 రకాల సేవలు అందిస్తున్నాం

- రెవిన్యూ దినోత్సవ కార్యక్రమంలో తహసిల్దార్ రామాంజనేయులు

విశాలాంధ్ర- సత్యవేడు:రెవెన్యూ శాఖ పరంగా ప్రజలకు 35 రకాల సేవలు అందిస్తున్నట్టు సత్యవేడు తహసిల్దార్ రామాంజనే యులు పేర్కొన్నారు.గురువారం రెవెన్యూ దినోత్సవం పురస్కరిం చుకొని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసి ల్దారు రామాంజనేయులు మాట్లాడుతూ ఆదాయం,కు టుంబం, ఓబిసి పొజిషన్ సర్టిఫికెట్,ఈ పాస్ బుక్,వన్ బి,వ్యవసాయ సర్టిఫికెట్,పట్టాసబ్ డివిజన్, వ్యవసాయ బోర్లకు అనుమతి, టపాకాయల లైసెన్స్ వంటి సేవలు ఇందులో ప్రధానంగా ఉం దన్నారు.అయితే మద్రాసు బోర్డు నమూనాలో నెలకొల్పబడిన ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ బోర్డు కొన్ని అధికారులను కూడా అనుభవించింది అన్నారు.ఇది నేటికి పరిపాలన ఆధారంను కలిగి బోర్డులో 5 గురు సభ్యులతో ఉందన్నారు.కానీ కొన్ని విషయాలలో బోర్డ్ స్టాండింగ్ ఆర్డర్లు చట్టబద్ధమైన సవరణలతో మార్చినట్టు ఆయన గుర్తు చేశారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం తిరిగి ప్రత్యేక కార్యదర్శులు 1961లో రూపొందించారన్నారు.బోర్డు సభ్యుల నుండి ప్రధాన కార్యదర్శులు డ్రా అయినప్పటికీ,సీనియర్ అధికా రులతో ఉన్న ఏకైక పరిపాలనా విభాగం బోర్డు దాని వ్యత్యాసాన్ని కోల్పోయింది అన్నారు.తద్వారా 1962లో చిన్న నీటిపారుదలపై నియంత్రణను 1964లో ఎండోమెంట్స్ పంచా యతీ రాజ్ 1970లో ఉపసంహరించుకుందన్నారు.రెవెన్యూ బోర్డ్ ఎబి బోర్డ్ ఆఫ్ రెవిన్యూ రీప్లేస్మెంట్ కమిషర్స్ యాక్ట్ 1977 చేత రద్దు చేశారన్నారు.ఈ క్రమంలో బోర్డు సభ్యుల స్థానంలో కమిషనర్లు నియమించినట్టు ఆయన చెప్పారు.అడ్మినిస్ట్రేషన్ యొక్క చీఫ్ కమిషనర్గా తిరిగి నియమించినట్టు ఆయన పేర్కొన్నారు. తదనం తరం రెవెన్యూ డే పురస్కరించుకొని రెవెన్యూ శాఖలో విశేష సేవలు అందించి పదవి విరమణ చేసిన విశ్రాంత ఆర్ఐ గోకుల్, వీఆర్వో సుబ్రహ్మణ్యంలను తహసిల్దార్ రామాంజనే యులు ,సిబ్బంది పూలమాలలు వేసి సాలువతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డిటి రవిచంద్రబాబు ,జూనియర్ అసిస్టెంట్ లు కళావతి,తేజ,కంప్యూటర్ ఆపరేటర్ సుధ, జగదీష్, వీఆర్వోలు ఇళయరాజ,భార్గవ్,విక్రాంత్, రాఘవేంద్ర,రమేష్ ,మోహన్ రాజ్,శేఖర్, మండల సర్వేయర్ వెంకటేష్,సచివాలయ సర్వేయర్లు గిరి,షణ్ముగం,ఈశ్వర్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రాయవరం అటవీ ప్రాంతంలో

13ఎర్రచందనం దుంగలు స్వాధీనం

- ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు

విశాలాంధ్ర -తిరుపతి : అన్నమయ్య జిల్లా రాయవరం అటవీ ప్రాంతంలో కారుతో సహా 13ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ ఆదేశాల మేరకు డీఎస్పీ చెంచుబాబు అధ్వర్యంలో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐలు లింగాధర్, విశ్వనాథ్ టీమ్ లు తిరుపతి టాస్క్ ఫోర్సు కార్యాలయం నుంచి బుధవారం అన్నమయ్య జిల్లా రాయచోటి మీదుగా కూంబింగ్ చేపట్టారు రాయవరం అటవీ ప్రాంతంలోని సుండుపల్లి ఫారెస్ట్ బీట్ పరిధిలో సుండువల్లి రోడ్డులో గంగోత్రి రస్తా వద్దకు చేరి అక్కడ వాహనాల తనిఖీలు చేపట్టారు. అర్ధరాత్రి సమయంలో సుండుపల్లి-సానిపాయ జంక్షన్ నుంచి రెండు మోటారు సైకిళ్లలో ముగ్గురు వ్యక్తులు వస్తూ, టాస్క్ ఫోర్సు సిబ్బందిని చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. ఆ ప్రయత్నంలో ఒక వ్యక్తి కిందపడి తలకు గాయం అయ్యింది. అతనితో పాటు, మరో వ్యక్తిని టాస్క్ ఫోర్సు సిబ్బంది పట్టుకోగలిగారు. వీరిని అనుసరిస్తూ వచ్చిన కారులోని వ్యక్తులు కారు ఆపేసి, పారిపోయారు. కారులో వెనుక సీటును తొలగించి అందులో 13ఎర్రచందనం దుంగలను రవాణా చేస్తున్నట్లు కనుగొన్నారు. పట్టుబడిన వారిని తమిళనాడు వేలూరు జిల్లా కేవీ కుప్పంకు చెందిన శరత్ కుమార్ రవి (23), అదే జిల్లా అనైకట్టు తాలూకాకు చెందిన దేవరాజ్ గోవిందస్వామి (27)లుగా గుర్తించారు. వీరిని విచారించగా, పారిపోయిన వారితో పాటు ఇంకా 12మంది స్మగ్లర్లు ఉన్నట్లు తెలిసింది. దీంతో వీరిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. వీరిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తీసుకుని వచ్చి కేసు నమోదు చేశారు. సీఐ సురేష్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆపరేషన్ లో అటవీ శాఖకు చెందిన డీఆర్ఓ రమేష్ బాబు, ఎఫ్ బీఓ లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు. ఆపరేషన్ లో పాల్గొన్న సిబ్బందికి ఎస్పీ శ్రీనివాస్ రివార్డులను సిఫారసు చేశారు.

బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బడి ఈడు పిల్లలందరూ బడికి వెళ్లాలని శ్రీకాళహస్తి మండల విద్యాశాఖాధికారులు భువనేశ్వరి, అంబటి బాలయ్య పిలుపు నిచ్చారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని భరద్వాజ గిరిజన కాలనీలో గురువారం 'నేను బడికి పోతా' కార్యక్రమంలో భాగంగా బడి బయటి పిల్లలను బడిలో చేర్చే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవోలు భువనేశ్వరి, అంబటి బాలయ్య మాట్లాడు తూ... స్థానిక ప్రాథమిక పాఠశాల్లో ఐదో తరగతి పూర్తి చేసిన పిల్లలందరూ విధిగా ఆరోతరగతి చేరేలా తల్లిదం డ్రులు సహకరించాలన్నారు. ప్రభుత్వ పాఠశాల్లో విద్యా ర్థులకు అందుతున్న వసతులను వివరించారు. పాఠశా లకు వెళ్లేందుకు ఇబ్బందులు ఉంటే హాస్టల్ వసతి కలిగిన పాఠశాల్లో చేర్చేందుకు చర్యలు తీసుకుంటామని తల్లిదండ్రులకు వివరించారు. బడి ఈడు పిల్లలందరినీ తప్పక బడికి పంపేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు రాలు విజయలక్ష్మి, సీఆర్పీలు మునిమోహన్, శాంతి, లలిత, ప్రసాద్, గాంధీ, స్వప్న, హేమలత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రెవెన్యూ దినోత్సవం

విశాలాంధ్ర -చిత్తూరు : రెవెన్యూ దినోత్సవం సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారులు సిబ్బందికి డిఆర్ఓ పుల్లయ్య ప్రత్యేక అభినందనలు తెలిపారు. రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్ నందు రెవెన్యూ అసోసియేషన్ కలెక్టరేట్ యూనిట్ తరఫున రెవిన్యూ దినోత్సవం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి. పుల్లయ్య, కలెక్టరేట్ ఏఓ వెంకటేశ్వర్లు, రెవెన్యూ అసోసియేషన్ కలెక్టరేట్ యూనిట్ ప్రెసిడెంట్ పార్ధసారథి సెక్రటరీ హేమాద్రి రాజు, ట్రెజరర్ మధుసూదన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రెవెన్యూ దినోత్సవం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవం ను గురువారం ఘనంగా నిర్వహిం చారు. ఈక్రమంలో తహశీల్దార్ జయంత్ కుమార్,డిప్యూటీ తహశీల్దార్ కోమల ను రెవెన్యూ సిబ్బంది శాలువాల తో సన్మానించి స్వీట్లు పంచిపెట్టారు .రెవెన్యూ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ చంద్రకళ, మండల సర్వేయర్ భాను మతి,వీఆర్వోలు సాంబశివ రెడ్డి,హేమాద్రి రెడ్డి, సుబ్రహ్మణ్యం, ఆర్ఐ ఏకాంబరం, వీఆర్ఏ లు రీగన్, హేమశేఖం ్,గజేంద్ర, భాస్కర్,అటెండర్లు సాయి,సిద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర హైకోర్టులో నూతన అడ్వకేట్ జనరల్‌కి శుభాకాంక్షలు తెలిపిన రెడ్డివారి గురవారెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాష్ట్ర హైకోర్టులో నూతన అడ్వకేట్ జనరల్ గా నియమితులైన ప్రముఖ న్యాయ కోవీదులు సీనియర్ న్యాయవాది దోమలపాటి శ్రీనివాస్‌ని గురువారం రెడ్డివారి గురవారెడ్డి కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ప్రముఖ న్యాయ కోవీదులు సీనియర్ న్యాయవాది దోమలపాటి శ్రీనివాస్ రాష్ట్ర హైకోర్టు నూతన అడ్వకేట్ జనరల్‌గా నియమితులయ్యారు. దోమల పాటి శ్రీనివాస్ రాష్ట్ర హైకోర్టు నూతన అడ్వకేట్ జనరల్ గా పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా రాష్ట్ర హైకోర్టు వారి చాంబర్ నందు వారిని రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి కలిసి శ్రీకాళహస్తి శేష వస్త్రముతో సత్కరించి శ్రీకాళహస్తి తీర్థప్రసాదాలను, తిరుమల మహాప్రసాదాన్ని వారికి అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.

పంచాయితీలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టండి

- టీడీపీ నేత మనోహర్ చౌదరి డిమాండ్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం సి.మల్లవరం పంచాయతీ కార్యాలయంలో గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో పెద్ద ఎత్తున కోట్లాది రూపాయలు అవినీతి జరిగిందని సి.మల్లవరం పంచాయతీ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మనోహర్ చౌదరి ఆరోపించారు.గురువారం పంచాయతీ కార్యదర్శి దుశ్యంత్ రెడ్డిని కలిసి పంచాయతీలో జరిగిన అవినీతి పై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గడిచిన కొన్ని సంవత్సరా లలో సి.మల్లవరం పంచాయతీకి సంబంధించి,ప్రజలకు నీటి కొళాయిల మంజూరు, భవన నిర్మాణాల,అనుమతులు మంజూరు చేసేందుకు అధికారులు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడినట్లు ఆరోపించారు.వీటిపై విచారణ జరిపించి అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని,భవిష్యత్తులో ఎలాంటి అవినీతికి చోటు లేకుండా అధికారులు విధులు నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రవిచంద్ర నాయుడు, షావలి,ప్రభు,గణేష్, శంకర్ రెడ్డి,నవీన్ రాజు,గిరిధర్ రెడ్డి, మురళి, అశోక్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి

-టీడీపీ నేత బొల్లినేని జగన్నాథంనాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, రాచగున్నేరి మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాథంనాయుడు అన్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సూచనల మేరకు గురువారం ఆయన రాచగున్నేరి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, మూడు జతల యూనిఫామ్, బ్యాగులు, బెల్టులు షూలు అందజేశారు. ఈ సందర్భంగా బొల్లినేని జగన్నాథంనాయుడు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెంచడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే నాలుగవ పర్యాయం ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే మెగా డీయస్సీ ఫైల్ పై సంతకం చేసి ఎన్నికల హామీ నిలబెట్టుకున్నారన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ఇలా చేయడం వలన తమ భవిష్యత్తు బాగు చేసుకోవడంతో పాటు తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు సంపాదించవచ్చన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయడానికి మరిన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తోందని ఈ సందర్భంగా బొల్లినేని జగన్నాథంనాయుడు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రగతి ట్రస్ట్ చంద్రశేఖర్, నాయకులు నర్రా చంద్రమౌళి నాయుడు, మునిబాబు, సీహెచ్ మురళి, ప్రధానోపాధ్యాయురాలు గిరిజ, ఉపాధ్యాయులు లింకన్, శాంత కుమారి, సుజాత, రాజశేఖర్, రామతులసి, రమణయ్య, రఘు, రామమూర్తి, హేమలత, చాముండేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

26న సామూహిక అక్షరాభ్యాసం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దేవదాయ, ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తీశ్వర ఆలయంలోని గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఈ నెల 26వ తేదీ బుధవారం ఉదయం 9.30గంటలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకాళహస్తి పరిసర ప్రాంతంలో గల చిన్నారులు ఈ సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని నాగేశ్వరరావు కోరారు. గురుదక్షిణా మూర్తి సన్నిధిలో అక్షరాలు దిద్దుకుంటే విద్య బాగా ప్రాప్తిస్తుందని ఆయన అభిప్రా యపడ్డారు. చిన్నారులు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

మంత్రి కొల్లు రవీంద్రకు ముక్కంటి ప్రసాదాలు అందజేసిన పోలూరు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : తిరుమల శ్రీవారి దర్శనానంతరం తిరుగప్రయాణంలో రేణిగుంట విమానాశ్రయం నందు మంత్రి కొల్లు రవీంద్రకు ఆత్మీయ వీడ్కోలు పలికి ముక్కంటి ప్రసాదాలను శ్రీకాళహస్తి టిడిపి పట్టణ బీసీ విభాగం పట్టణ అధ్యక్షులు పోలూరు శ్రీనివాసులు రెడ్డి అందజేశారు. రాష్ట్ర ఎక్సైజ్ గనుల జియాలజీ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కొల్లు రవీంద్ర మొట్ట మొదటిసారిగా తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేశారు. మంత్రివర్యులు కొల్లు రవీంద్ర జన్మదిన కావడంతో తిరుగు ప్రయాణంలో విమానాశ్రయంలో వారికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు పోలూరు శ్రీనివాసులు రెడ్డి మంత్రివర్యులు కొల్లు రవీంద్ర కి శ్రీకాళహస్తీ ముక్కంటి తీర్థప్రసాదాలను అందించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా రెవిన్యూ దినోత్సవ కార్యక్రమం

విశాలాంధ్ర - రామకుప్పం : మండల తహసీల్దారు కార్యాలయంలో రెవెన్యూ దినోత్స వాన్ని పురస్కరించుకుని తహసీల్దార్ శ్రీధర్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఇంతకుముందు పదవీ విరమణ పొందిన సిబ్బందిని రెవెన్యూ కార్యాలయంలో పూలమాల తో దుశ్శాలువలలు కప్పి ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు, విలేజ్ సర్వేర్లు, సురేష్, హరినాథ్ రెడ్డి, మహేష్, రాజశేఖర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు కొలతలపై అవగాహన కల్పించాలి

ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా సి. వి. శ్రీనివాస ప్రసాద్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఉపాధి హామీ కూలీలకు రోజు వేతనం 300 రూపాయలు పని చేసేటట్లు కూలీలకు కొలతలపై అవగాహన కల్పించాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా సి. వి. శ్రీనివాస ప్రసాద్ సూచించారు. మండలంలోని అమూదూరు పంచాయతిలో జరుగుతున్న పెర్క్యులేషన్ పాండ్ పూడిక తీత పనులను ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా సి. వి. శ్రీనివాస ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ 10 మంది కూలీలు ఒక గ్రూప్ గా ఏర్పడి 3గురు కూలీలు గడ్డపార పని, ముగ్గురు కూలీలు పారతో బుట్ట గిన్నెలకు మట్టి పోస్తూ, నలుగురు కూలీలు బుట్ట గిన్నెలులో మట్టి ని మోస్తూ రోజూ వారి కొలతలు ప్రకారం పని చేసి 300 రూపాయలు రోజువారీ వేతనం పొందుతూ, వారానికి 1800 రూపాయలు, 100 రోజులు కి 30000 వేల రూపాయలు ఒక ఆర్థిక సంవత్సరం లో వేతనం లూ పొంది కుటుంబం ఆర్థిక స్థితి గతులు మెరుగు పరచుకోవాలని పథక సంచాలకులు వారికి తెలియజేసారు. అదేవిధంగా రైతులు బోర్లూ, బావులలో నీరు పుష్కలంగా ఉండుటకు రైతుల పొలాల్లో ఫారం ఫాండ్ లూ తవ్వి వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించాలని పిలుపునిచ్చారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ఈరోజు మండలం మొత్తం మీద 1553 మంది కూలీలు మాత్రమే పని చేస్తున్నారని సోమవారం కి 3700 మంది కూలీలను పనిలో పెట్టాలని ఆదేశించారు. రైతులకు ఇస్తున్న పళ్ళ, పూల తోటల వివరాలు రైతులకు ఇస్తున్న పళ్ళ, పూల తోటల వివరాలను ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా సి. వి. శ్రీనివాస ప్రసాద్ తెలుసుకున్నారు. నిమ్మ చెట్లు, జీడి మామిడి, మామిడి, బత్తాయి,, నాటు జామ తైవాన్ జామ,సపోటా కొబ్బరి, సీతాఫలం, దానిమ్మ జామున్ నేరేడు, చింత, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్, గులాబీ రోజా పూల చెట్లు, మల్లెలు మునగ తోట వంటి పండ్ల, పూల తోటలను ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపడితే సస్య రక్షణకు, అంతర పంటల పెంపకం నకు, ఎరువులు ఖర్చు, సాగు ఖర్చు, వాచ్ అండ్ వార్డ్, మెటీరియల్ బిల్లులు క్రింద మూడు సంవత్సరాలూ పాటు ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపట్టినందుకు ఆర్థిక ప్రయోజనం లూ కలిపించడం జరుగుతుందని, కావున రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవలసినదిగా ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా సి. వి. శ్రీనివాస ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు క్లస్టర్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.సరిత, అధనపు కార్యాక్రమాధికారి అవిలాల దేవరి, సీడీసీఎల్ ఆర్సి చంద్రశేఖర్ రాజు, జూనియర్ ఇంజనీర్ పాంజాడ బాలాజి రావ్, బి.ఎఫ్.టి వేంకటాద్రి, అమూదూరు ఫీల్డ్ అసిస్టెంట్ రవి చంద్ర, పాండు, చందు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

కైలాసపురంలో త్రాగునీటి సమస్య పరిష్కరించాలి

- సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు విజ్ఞప్తి

విశాలాంధ్ర ,- చిత్తూరు : చిత్తూరు నగరపాలక సంస్థ 40 డివిజన్ పరిధిలోని కైలాసపురం లో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో త్రాగునీటి పథకం కింద 2022 లో నీటి పథకం కింద ఏర్పాటు చేసిన నిలిచిపోయిన ఓవర్ హెడ్ ట్యాంక్ ను పూర్తి చేయడానికి చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గారు గురజాల జగన్మోహన్ చొరవ ట్యాంక్ ను పూర్తిచేసి 50 డివిజన్లోని ప్రజలకు త్రాగునీరు అందించే విధంగా చేయాలని సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్ నాగరాజు విజ్ఞప్తి చేశారు . గురువారం సిపిఐ నాయకులు ఎస్ నాగరాజు, దాసరి చంద్ర, ఏం విజయ్ కుమార్ కే రమాదేవి పి రఘు లు ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకును పరిశీలించి వారు మీడియాకు వెల్లడిస్తూ గత ప్రభుత్వంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కైలాసపురంలో చిత్తూరు నగరంలోని 50 డివిజన్లకు త్రాగునీటిని అందించాలన్న ఉద్దేశంతో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి పనులు ప్రారంభించారని తెలిపారు. కానీ రాజకీయ ఒత్తిడి వల్ల ఇతర కారణాల వల్ల ట్యాంక్ నిర్మాణాన్ని నిలిపివేశారని ప్రస్తుత ప్రభుత్వంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ చొరవ తీసుకొని చిత్తూరు నగర ప్రజలకు ఉపయోగపడే ఓవర్హెడ్ ట్యాంకును పూర్తి చేసి త్రాగునీటిని అందించాలని విన్నవించారు చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్ మోహన్ ప్రజా సమస్యల పైన అన్ని డివిజన్లో పారిశుద్ధ్యం మెరుగు కొరకు అలాగే ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య శాఖలను అందించాలని పరిశీలిస్తున్నందుకు ఎమ్మెల్యే కిసిపిఐ ధన్యవాదాలు హర్షం వ్యక్తం చేస్తున్నది అలాగే ఎమ్మెల్యే ఒక్కసారి కైలాసపురం పర్యటించి వాస్తవాలను తెలుసుకొని నిలిచిపోయిన ఓవర్ హెడ్ ట్యాంకును పున నిర్మాణం చేపట్టాలని సిపిఐ విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు కార్యక్రమంలో నాయకులు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిత్తూరు జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసరి చంద్ర , ఎం .విజయ్ కుమార్, కే .రమాదేవి, పి. రఘు లు పాల్గొన్నారు.

ఘనంగా కోలా ఆనంద్ జన్మదిన వేడుకలు

ఏపి సీడ్స్ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ పుట్టినరోజు వేడుకలను ఏపి సీడ్స్ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ హమాలి యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కోలా ఆనంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఏపీ సీడ్స్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ అన్నదాన కార్యక్రమంలో కోలా ఆనంద్ విచ్చేసి హమాలీలకు అన్నప్రసాద వితరణ చేశారు. అనంతరం హమాలి అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, గౌరవ సలహాదారులు మునెయ్య, గురవయ్య లు కోలా ఆనంద్‌కు పుష్పమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించి బుద్ధుని ప్రతిమను కోలా ఆనంద్ గారికి అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మేలాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎస్.వి రమణ, కొండేటి గోపాల్, కూనాటి నాగరాజు, అయ్యప్ప, ఏపీ సీడ్స్ హమాలిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పచ్చికాపల్లంలో పడకేసిన పారిశుధ్యం

విశాలాంధ్ర-వెదురుకుప్పం:వర్షాకాలం ప్రారంభమైన క్రమంలో పరిసరాలు,తాగునీరు పారిశుద్ధ్యం పై అధికారులు దృష్టి సారించి జనం రోగాలబారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ఉంది. అయితే మండలంలోని పచ్చికాపల్లం లో గత మూడు రోజులుగా వీధుల్లో చెత్త శుభ్రం చేయలేదని,కుప్పలు కుప్పలు గా దర్శనమిస్తున్నాయని స్థానికులు చెప్పారు.ఈ సమస్యపై పంచాయతీ అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని చెప్పారు.సుమారు 60 గ్రామాల ప్రజలకు వ్యాపారనిలయంగా ఉన్న పచ్చికాపల్లం లో పరిశుభ్రత చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఈ విషయమై ఎంపీడీఓ వరప్రసాద్ వివరణ కోరగా పారిశుధ్య కార్మికులు రాని కారణంగా చెత్తతీసే పనులు ఆగినమాట వాస్తవమే.ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి వెంటనే సమస్య పరిష్కరిస్తామని అన్నారు.

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

- మండల విద్యాశాఖాధికారి

విశాలాంధ్ర - రామచంద్రాపురం : బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ఎంఈఓలు మార్కొండయ్య నాయుడు, జయవేలు అన్నారు. గురువారం స్థానిక ఆర్ సి పురం ఎస్టీ కాలనీలో నేను బడికి పోతా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్మ కండ్రిగ ఉన్నత పాఠశాల నుంచి ఆర్సి పురం ఎస్టీ కాలనీ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 6%-%14 ఏళ్ల పిల్లలందరూ బడుల్లోనే ఉండాలని చెప్పారు. డ్రాపౌట్ పిల్లలను తిరిగి స్కూళ్లలో చేర్పించాలన్నదే నేను బడికి పోతా కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఆర్సిపురం ఎస్టీ కాలనీలో ఇంటింటికి వెళ్లి బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రు లకు అవగాహన కల్పించామన్నారు. పిల్లలను బడిలో చేర్పించడం ప్రతి ఒక్కరికి సామాజిక బాధ్యతగా భావించాలని కోరారు. చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు కోసం బడికి పంపుదామని పిలుపునిచ్చారు. ప్రభుత్వ బడుల్లో స్టూడెంట్ కిట్లు, నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యారాలు వాగ్దేవి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు శెట్టి, దిలీప్ కుమార్, రాజశేఖర్ సీఎంఆర్టీలు, పాల్గొన్నారు.

ప్రశాంతమైన జీవన విధానానికి యోగా ఎంతో ఉపయోగకరం

విశాలాంధ్ర - రామకుప్పం : ఉరుకులు పరుగుల జీవితంతో సతమతమవుతున్న మానవజీవి తంలో ప్రశాంతతకు తావులేకుడా పోయిందని ఇలాంటి పరిస్థితుల్లో మానవ జీవన విధానానికి యోగా ఎంతో ఉపయోగకరంగా మారిందని గ్రీన్ వ్యాలీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాం డెంట్ నందినీ మంజునాథ్ రెడ్డి , మరియు ప్రిన్సిపాల్ జ్యోతీశ్వర్ లు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని రాజుపేట గ్రామ సమీపంలో ని గ్రీన్ వ్యాలీ స్కూల్ ఆవరణలో విద్యార్థులకు ముందస్తు ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరిం చుకుని అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా ప్రశాంతత తో పాటు మనశ్శాంతి కి చక్కని దివ్యౌషధం గా పనిచేస్తుందని ప్రతి ఒక్కరూ యోగా అలవర్చుకోవాలని చిన్న తనం నుండే విద్యార్థిని, విద్యార్థులు విద్యతోపాటు యోగా తో మంచి ఆరోగ్యం సాధ్యమవుతుందన్నారు కార్యక్రమంలో యోగా మాస్టర్ గణేష్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

నగిరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ కు ఘన సన్మానం

తిరుపతి - నగిరి: ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ జన్మదిన సందర్భంగా గురువారం పద్మావతి పురంలోని ఆయన స్వగృహం నందు నగిరి తాలూకా హంస యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాలూకా ప్రెసిడెంట్ పి. మునిశేఖర్, సెక్రెటరీ. శ్రీనివాస నాయక్, కోశాధికారి. టి .సుధాకర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ. నంబి మధు, ఉపాధ్యక్షులు . స్వప్న, మాధురి, పుష్పవాణి, కళ, పబ్లిసిటీ సెక్రెటరీ. ఎన్ .సుధాకర్, జాయింట్ సెక్రటరీలు సుమతి, ప్రభావతి, ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ముందు 'సవాళ్లు'

సాధిస్తారా... సాగదీస్తారా..? - నేడు ఎమ్మెల్యేగా ప్రమాణం

ప్రజల్లో గంపెడాశలు

రహదారి ఆక్రమణల తొలగింపుతో మొదలు

(విశాలాంధ్ర -శ్రీకాళహస్తి)

మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తనయుడు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నేడు రాష్ట్ర అసెంబ్లీలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనున్నారు. ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధిగా నిస్వార్థంగా ప్రజా సేవ చేసేందుకు వస్తున్న ఆయనకు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పలు దీర్ఘ కాలికంగా పరిష్కారం కాని సవాళ్లు ఎదురు కానున్నాయి. ఈ క్రమంలో ఆయన ఆ సవాళ్ళను ఎదురొడ్డి సాధిస్తారా..? లేక సాగదీస్తారా వేచి చూడాలి మరి. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే తన తండ్రి బొజ్జల పాలనను తిరిగి తెస్తానని నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు. అంతేకాకుండా రాజీవ్ నగర్ లో రహదారి అక్రమణలపై ఉక్కుపాదం మోపుతానన్న మాటకు కట్టబడి అక్రమ నిర్మాణాలను కూల్చారు. ప్రజల చేత శెభాష్ అనిపించుకున్నారు. ఇదే మార్కు పాలనను అన్నింటా చూపిస్తారా లేదా అన్నది చూడాలి మరి.

దీర్ఘ కాలిక సమస్య మన్నవరం: రాయలసీమకు తలమాణికంగా నిలిచిన మన్నవరం ప్రాజెక్టుకు తిరిగి జవసత్వాలు నింపడం ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ముందున్న అతి పెద్ద సవాలు. రూ.6 వేల కోట్ల బడ్జెట్, ప్రత్యక్షంగా పదివేల ఉద్యోగాలు, పరోక్షంగా 20 వేల ఉద్యోగాలు మన్నవరం లక్ష్యం. ఎన్ టి పి ఎల్, భెల్ సంయుక్తంగా ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశాయి. ప్రస్తుతం అంపశయ్యపై ఉన్న ఈ ప్రాజెక్టుకు సుధీర్ రెడ్డి ప్రాణం పోసి రాయలసీమ వాసుల ఆకాంక్షలు నెరవేరుస్తారా. ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వంలో కీలకంగా టిడిపి వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో మన్నవరంపై గళమెత్తితే ప్రయోజనం ఉంటుందని ప్రజల ఆశ.

స్కిట్ కళాశాల: మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయంలో ఓ వెలుగు వెలిగింది స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధంగా అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న బొజ్జల గోపాల కృష్ణారెడ్డి స్కిట్ కళాశాలకు ఊపిరి పోశారు. ఆయన హయాంలో స్కిట్ కళాశాల రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందింది. ఎంతోమంది ఇంజనీరింగ్ స్టూడెంట్స్ ఇక్కడ తయారయ్యారు. కానీ నిర్వహణా లోపాల కారణంగా స్కిట్ ప్రతిష్ట మసక బారింది. ఏకంగా మూసి వేతకు దారి తీసింది. అక్కడ చదివే విద్యార్థులు, అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది రోడ్డున పడ్డారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే స్కిట్ కు పూర్వ వైభవం తెస్తానన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రజాఆకాంక్షల మేరకు, తన తండ్రి మానస పుత్రిక అయిన స్కిట్ పై అసెంబ్లీలో గళం ఎత్తాల్సిన అవసరం ఉంది.

ఏరియా ఆసుపత్రి...: మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మానస పుత్రికగా శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి ప్రాణం పోసుకుంది. పేదల ఆసుపత్రిగా పేరు గడించింది. 100 పడకల ఆసుపత్రిని 200 పడకలుగా అభివృద్ధి చేసి కార్పొరే ట్ వైద్యం అందిస్తారని మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి ఎన్నో పర్యా యాలు ప్రజల ముంగిట వాగ్దానం చేశారు. ప్రస్తుతం ఏరియా ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది కొరత ఉంది. సరైన మౌలిక వసతులు లేవు. అత్యధిక వైద్య పరికరాలు, వాటిని ఆపరేట్ చేసే రేడియాలజిస్టులు లేరు. మరి ఎమ్మెల్యేగా బొజ్జల సుధీర్ రెడ్డి తన తండ్రి కలను నెరవేర్చాల్సిన అవసరం ఉంది.

ఎస్ఎస్ కెనాల్...: శ్రీకాళహస్తి ప్రాంతవాసులకు సాగు, తాగు నీరు అందించడమే లక్ష్యంగా సోమశిల- స్వర్ణముఖి బృహత్తర ప్రాజెక్టు రూపు దిద్దుకుంది. ప్రభుత్వాలు మారుతున్నాయే తప్పా ఎస్ఎస్ కెనాల్ పనులు ముందుకు సాగడం లేదు. 60 శాతం మేర పనులు పూర్తయిన ఈ ప్రాజెక్టుపై ప్రభుత్వం కనికరిస్తే పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి. బొజ్జల కుటుంబం ఎస్ ఎస్ కెనాల్ పనుల్లో వాటాలు అడగడం వల్లే పని ఆగిందంటూ తాజా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సుధీర్ రెడ్డి పై ఆరోపణలు చేశారు. ఆ ఆరోపణలను సుధీర్ రెడ్డి ఖండించారు. మరి ఎమ్మెల్యేగా ఎస్ ఎస్ కెనాల్ ప్రాజెక్టు పనులను అసెంబ్లీలో ప్రస్తావించి పూర్తి చేయిస్తే శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని సాగు తావినీటికి పరిష్కారం లభించే అవకాశం ఉంది.

రాజీవ్ నగర్... : శ్రీకాళహస్తి పట్టణ శివారు ప్రాంతంలో ఉన్న రాజీవ్ నగర్ ఓ బేతాళ ప్రశ్నగా మారింది. రాజీవ్ నగర్ లో ఎన్ని స్థలాలు ఉన్నాయి..?ఎన్ని ఆక్రమణకు గురయ్యాయి..? ఎన్ని స్థలాల్లో నిర్మాణాలు జరిగాయి..? వారిలో ఎంతమంది అర్హులు..? ఎంతమంది అనర్హులు..? తేల్చడం అధికారులకే కాదు ప్రజాప్రతినిధులకు సైతం అంతు చిక్కని ప్రశ్నగా మారింది. పుష్పక విమానం లాగా ఎంతమంది వచ్చి ఆక్రమించినా, ఇంకా మిగిలే ఉన్నట్లు రాజీవ్ నగర్ లో తరచూ ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతూనే ఉండటం గమనర్హం. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాం(2004)లో ప్రతి పేద సొంతింటి కల నెరవేర్చేందుకు రాజీవ్ నగర్ లో 7000 ఇంటి స్థలాలను మంజూరు చేయడం జరిగింది. లబ్ధిదారులు సకాలంలో ఇల్లు కట్టుకోకపోవడంతో 2750 ఇంటి పట్టాలను ప్రభుత్వం రద్దు చేసింది. అయితే ఏదో కలగూరగంపలా ఏ స్థలం ఎవరిదో..? ఎవరు లబ్ధిదారో..? కనిపెట్టడం కష్టతరమైంది. ఈ క్రమంలోనే గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజీవ్ నగర్ లో పెద్ద ఎత్తున నకిలీ పట్టాల కుంభకోణం జరిగినట్టు అప్పటి ప్రతిపక్ష నాయకుడు, ప్రస్తుత ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పెద్ద ఎత్తున ఆరోపణలు చేశారు. రాజీవ్ నగర్ ఆక్రమణల తోపాటు, రహదారి ఆక్రమణ పై కూడా ఉక్కు పాదం మోపుతానని హెచ్చరిం చారు. అనుకున్నట్లుగానే రహదారి ఆక్రమణలపై కొరడా ఝుళిపించిన ఆయన రాజీవ్ నగర్ లోపల జరిగిన స్థలాలు, నకిలీ పట్టాల అవినీతి పైన కూడా ఇదే తరహాలో ఉక్కు పాదం మోపుతారా లేదా వేచి చూడాలి మరి.

రేణిగుంటలో ఇళ్లు కూల్చివేత

విశాలాంధ్ర - రేణిగుంట : రెవెన్యూ అధికారులు పోలీసులు పేదలు నిర్మించుకున్న ఇళ్ళను అక్రమ కట్టడాల పేరుతో ఇళ్లు కూల్చివేత కార్యక్రమం నిర్వహించారు. గత ప్రభుత్వంలో పేద ప్రజలు కూలీలు నిర్మించుకున్న ఇళ్లలను కనికరం లేకుండా దౌర్జన్యంగా వందమంది పోలీసులతో రెవిన్యూ అధికారులు జెసిబి తో కూల్చి వేయడంపై ప్రజలు మండిపడ్డారు. రేణిగుంట మండలం రేణిగుంట గ్రామపంచాయతీ పరిధిలోని సిబిఐడి కాలనీ, వివేకానంద ఎస్సీ కాలనీలో పేద ప్రజలు నిర్మించుకున్న ఇళ్లలను గురువారం తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల సమయంలో పోలీసులు, రెవెన్యూ అధికారులు నిర్ధాక్షణంగా కూల్చివేశారు. భాదితులు తెలిపిన వివరాల మేరకు వందమంది పోలీసులు సుమారు 20 మంది ప్రభుత్వ అధికారులు పేదల నిర్మించుకున్న ఇళ్ళు వద్దకు చేరుకుని పేద ప్రజలపై ప్రతాపం చూపారన్నారు. అప్పులు చేసి బంగారం కుదవ పెట్టుకొని నిర్మించుకున్న ఇళ్ళులను తమ కళ్ళు ఎదుటే దౌర్జన్యంగా కూల్చి వేస్తుంటే ఏమి చేయని నిస్సాయ పరిస్థితుల్లో పేద ప్రజలు కూలీల అర్ధనాథాలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. అప్పులు చేసి ఇల్లు కట్టుకున్నామని తమ ఇల్లులు వదిలేయమని కాళ్ళ మీద ప్రాధేయపడిన కనికరం లేకుండా ఇళ్లులు కొట్టేయడంతో ఒక మహిళ స్పృహ తప్పి పడిపోయిందని తెలిపారు. అయినా అధికారులు కనికరించకుండా ఆ మహిళ ఇల్లును కూల్చివేసిన అధికారులు నవ్వుకోవడంతో స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తామంతా టీడీపీకి ఓటు వేశామని మా బూతులో టిడిపికి మెజార్టీ తెప్పించామని ఎంత గగ్గోలు పెట్టిన వినకుండా అధికారులు వీర విహారం చేశారని వాపోయారు. బొజ్జల బృందమ్మ బొజ్జల రిషితమ్మ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన మా చేతుల్లో ఏమీ లేదని చేతులు ఎత్తడంతో పేద దళిత ప్రజలు కంగుతిన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయకుండానే పేదలు నిర్మించుకునే ఇల్లును కూల్చడాలపై ప్రజలు ముక్కున వేలేసుకున్నారు.

మాదకద్రవ్యాల రవాణాపై ఉక్కుపాదం: జిల్లా ఎస్పీ హర్షవర్ధన్

విశాలాంధ్ర - తడ : జిల్లాలో మాదకద్రవ్యాలు గంజాయి రవాణా పై ఉక్కు పాదం మోపాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పిలుపు నిచ్చారు . గురువారం తడ పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన అనంతరం స్థానిక పోలీసులతో మాట్లాడుతూ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారులతో వారి సమస్యలను అడిగి తెలుసుకుని ఫ్రెండ్లీ పోలీసుగా వ్యవహరించి వారి సమస్యలను తీర్చాలని పేర్కొన్నారు. అనంతరం కారురూ వద్ద గల సరిహద్దు సేబ్ కేంద్రాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి మాదక ద్రవ్యాలు వంటి రవాణాను అరికట్టే విధంగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సెబ్ అధికారులకు ఆదేశించారు . వీరి వెంట నాయుడు పేట డివిజన్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి సూళ్లూరుపేట సిఐ మధుబాబు తడ ఎస్సై నరసింహారావు పాల్గొన్నారు.

డయేరియా సీజనల్ వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర- పుత్తూరు టౌన్ : పుత్తూరు పరిధిలో ఐసిడిఎస్ పుత్తూరు ప్రాజెక్టు మరియు పిహెచ్సి పరమేశ్వర మంగళం వైద్య సిబ్బందితో కలిసి నిర్వహించడం జరిగినది ఈ అవగాహన సదస్సులో పరమేశ్వరి మంగళం పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె హేమ భూషణ్ రెడ్డి మరియు వారి సిబ్బంది పాల్గొని డయేరియా రాకుండా నివారించవలసిన మార్గాల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు ముఖ్యంగా త్రాగు నీరు పరిశుభ్రంగా ఉండాలని వంట వండే విధానం సక్రమంగా ఉండాలి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి భోజనం ఎప్పటికప్పుడు తయారు చేసుకుని వేడిగా భోజనం చేయాలి లాంటి జాగ్రత్తలు వివరించడం జరిగినది సిడిపిఓ కసిరెడ్డి పద్మజా మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో పరిశుభ్రమైన మంచినీరు ప్రీస్కూల్ పిల్లలకి అందుబాటులో ఉంచాలని భోజనం తయారు చేసేటప్పుడు పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు వైద్య సిబ్బందితో కలిసి అంగన్వాడీ కార్యకర్తలు గృహ సందర్శనల ద్వారా ప్రజలకు డయేరియా పైన మరియు సీజనల్ వ్యాధుల పైన అవగాహన కల్పించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పరమేశ్వర మంగళం సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎం అనిత బి గీతాంజలి పి సంధ్య తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ జన్మదినం సందర్భంగా పుత్తూరు మున్సిపాలిటీలోని 16వ వార్డు టిడిపి నాయకులు పి.భాస్కర్, లక్ష్మణాచ్చారి, రమేష్ లు పుత్తూరు టౌన్ టీడీపీ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు ఆధ్వర్యంలో పుత్తూరు కార్వేటినగరం రోడ్డు లోని ఓల్డ్ ఏజ్ హోమ్ లో వృద్ధులకు అన్నదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తదితర వృద్ధులు పాల్గొన్నారు

తన మాతృమూర్తి పోతుగుంట సరస్వతమ్మ జ్ఞాపకార్థం

విశాలాంధ్ర- పుత్తూరు టౌన్ : పుత్తూరు మండల పరిధిలో గురువారం ఉదయం తన సొంత గ్రామం చిన్నరాజుకుప్పం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేశారు. పెన్సిళ్ళు, పెన్నులు, పలకలు పంపిణీ చేశారు. అలాగే పాఠశాలకు ఒక బీరువా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రకటించినట్టుగా తన సొంత గ్రామాభివృద్ధికి కట్టుబడి వున్నానని అందులో భాగంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు సహాయం చేయడం సంతోషంగా వుందన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి ఇ.రవినాయుడు, పరమేశ్వర మంగళం ఎంపీటీసీ శ్రీజ బాలాజీ నాయుడు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి ధనపాల్, తెలుగుదేశం నాయకులు దాసరి విజయ్ చౌదరి,రమేష్ నాయుడు, అజయ్ చౌదరి, చంద్ర యాదవ్, మేఘనాథ్, మనీ మరియు చినరాజుకుప్పం గ్రామ ప్రజలు ఎన్ ఆదికేశవ నాయుడు, గోవర్ధన్ నాయుడు, రూపేష్, చిన్న పాప సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీధర్ యాదవ్

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: రాష్ట్ర గనులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను జిల్లా టిడిపి అధ్యక్షులు సి ఆర్ రాజన్ తో కలిసి జిల్లా సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ తిరుమలకు దైవదర్శనానికి విచ్చేసిన మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు అగ్రస్థానం కల్పించిన పార్టీ టిడిపి ప్రభుత్వం అని అదేవిధంగా మంత్రివర్గంలోనూ బీసీలకు చోటు కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ఎప్పుడు రుణపడి ఉంటామని ఆయన అన్నారు అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మేలు చేకూరుతుందని అదేవిధంగా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఈ రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెట్టడాన్ని ఇంకా ఎవరు ఆపలేరని ఈ రాష్ట్రంలో రాక్షస పాలన పోయి ప్రజా పాలన మొదలైందని ఆయన అన్నారు కార్యక్రమంలో పార్లమెంట్ కార్యనిర్వక కార్యదర్శి బాబు నాయుడు భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ :నగరి నియోజకవర్గం ఆశాజ్యోతి ముద్దుకృష్ణమ నాయుడు ముద్దుబిడ్డ ఎం.ఎల్.ఏ గాలి భాను ప్రకాష్ అన్న పుట్టిన రోజు సందర్భంగా పుత్తూరు పట్టణంకు చెందిన ముస్లిం సోదరులు ఈద్గా మసీదు వద్ద ప్రార్థనలు చేసి భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు పేదల కోసం అనుక్షణం తపించే నాయకుడు వెయ్యేళ్ళు.వర్ధిల్లాలని ,ఆయురారోగ్యాలతో ఉండాలంటూ అల్లాహ్ వద్ద ప్రార్థనలు చేశారు, తెలుగు దేశం పార్టీ నాయకులు మరియు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు.మజీద్.సాహెబ్,మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి నియోజక వర్గ అధ్యక్షులు.ఎస్.డి. జమాల్ అలీ షా,ఎం.డి.మహమ్మద్ గౌస్ చిత్తూరు పార్లమెంట్ మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఎస్.కే.షబ్దార్,షేక్.సందాని,నియోజక వర్గం తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్.హమీద్ భాషా,షకీల్,యూనిస్,ఎస్.కే.రసూల్,ఎస్.డి.సయ్యద్ పీరా,ఎస్.డి.ముతల్లిబ్బ్ ఫీరా,జాఫర్, అఫ్రిద్ ,మరియు నగరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన అభిమానులు భారీ ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

గాలి భాను ప్రకాష్ 49వ జన్మదినోత్సవం

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్ : నగరి మున్సిపాలిటీ పరిధిలోని టి ఆర్ కండ్రిగ వద్ద ఉన్న పార్కిన్స్ టెక్స్టైల్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో అశేష జన సందోహం మధ్య జరిగింది. ఈ సందర్భంగా అభిమానులను ప్రజలను కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే విధంగా అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించిన నగరి నియోజకవర్గ ప్రజలందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ.. మీరు చూపిన ప్రేమ అభిమానాలు చూస్తే గత జన్మలో ఎంత పుణ్యం చేసుకోవుంటే.. ఇంత అదృష్టం దక్కుతుందని.. నాకిప్పుడు అర్థమైంది అన్నారు .మీరు నా మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని... నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఏమాత్రం రాజీ పడనని.. మీకందరికీ మాటిస్తున్నానని ...పై వీడియోలో ప్రసంగిస్తున్న దృశ్యం. ఈ కార్యక్రమంలో నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన అభిమానులు ప్రజా ప్రతినిధులు అధికారులు కార్యకర్తలు భారీగా తదితరులు పాల్గొన్నారు

పబ్లిసిటీ కోసం చౌకబారు ఆరోపణలు అన్నింటికి రశీదులు

సి.మల్లవరం సర్పంచ్ మొక్కల భారతి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ఎన్నికల ఫలితాల తర్వాత కొందరు పబ్లిసిటీ కోసం చౌకబారు ఆరోపణలు చేస్తున్నారని సి.మల్లవరం సర్పంచ్ మొక్కల భారతి టీడీపీ నేతల ఆరోపణలను ఖండించారు. గురువారం పంచాయితీ కార్యాలయంలో మీడియాతో ఆమె మాట్లాడారు. పంచాయతీ పరిధిలోని ప్రజలు చెల్లించిన ప్రతి పన్నులకు రశీదులు ఉన్నాయన్నారు.పంచాయతీ కార్యదర్శి సంతకం చేసి, సీలు వేసి ఇచ్చిన రశీదు కూడా చెల్లదని మూర్ఖంగా వాదిస్తున్నారని మండిపడ్డారు.ఇలాంటి తాటాకు బెదిరింపులకు భయపడేది లేదన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం మద్యపానం, అల్లర్లు చేస్తే కేసులు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణ ప్రాంతంలో బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం మద్య ప్రానం సేవించడం ఎడల అల్లర్లకు పాల్పడితే చట్టం ప్రకారం నేరం కానుక ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం మద్యపానం సేవిస్తే వారిపైన ప్రభుత్వ చట్టపరంగా చర్యలు తీసుకుంటామని డిఎస్పి శ్రీనివాసులు ఆదేశ మేరకు జారీచేశారు పుత్తూరు పట్టణ పరిధిలో రోడ్లపై తిరుగుతున్న వాహనాలకుగాను సరైన రికార్డ్స్ లేకుండా తిరిగిన త్రిబుల్ రైడింగ్ లకు పాల్పడిన సహించడం లేదు యువతి బాధ్యతగా రహితగా సంఘంలో మెలిగి మంచి పౌరుడుగా ఉండాలని కోరారు ఎక్కడైనా ఎవరైనా దౌర్జన్యానికి పాల్పడితే చట్టపరమైన చర్యలకు పాల్పడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు అలాగే ఎక్కడపడితే అక్కడ అల్లర్లు చేయడం గొడవలకు పాల్పడడం ఇలాంటి పరిస్థితి ఏర్పడితే సహించేది లేదు అందరూ పోలీస్ శాఖ వారికి సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పుత్తూరు అర్బన్ సీఐ ఓబులేష్ పుత్తూరు టౌన్ ఎస్సై వెంకట్ మోహన్ తదితరులు పాల్గొన్నారు

ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతి

విశాలాంధ్ర - తడ : ఈ ఏడాది పదవ తరగతి పరీక్షల్లో తడ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రాజగోపాల్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగదు బహుమతిని అందజేశారు. రాచకండ్రిక గ్రామానికి చెందిన రాజగోపాల్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ నరసింహారెడ్డి గారు తడ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్పులు సాధించిన వెంకట కీర్తి 580, రాగం విగ్నేష్ 509 మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రం తో పాటు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు నగదు బహుమతిని అందజేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

పబ్లిక్ న్యూసెన్స్ తగ్గించాలనే ముఖ్య ఉద్దేశంతో విజిబుల్ పోలీసింగ్ పెంచాం

- సరిహద్దు చెక్ పోస్టులను బలోపేతం చేసి, గంజాయి అక్రమ రవాణా పై ఉక్కు పాదం
- పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో మర్యాదపూర్వకంగా మాట్లాడి, విషయాన్ని తెలుసుకుని పోలీసులు అండగా నిలవాలి
- జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు

విశాలాంధ్ర – నాయుడుపేట : గురువారం నాడు జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు నాయుడుపేట సబ్ డివిజన్ పరిధిలో ఆకస్మికంగా సుడిగాలి పర్యటన చేశారు. నాయుడుపేట సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయం, నాయుడుపేట సర్కిల్ కార్యాలయం, నాయుడుపేట, దొరవారి సత్రం, సూళ్లూరుపేట, తడ పోలీస్ స్టేషన్ లను ఆకస్మికంగా సందర్శించి, అధికారులను సిబ్బందిని అప్రమత్తం చేశారు. విధులలో ఉన్న ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది, అధికారులతో మాట్లాడి వారి సాధక బాధలను అడిగి తెలుసుకుని, ఏవైనా శాఖా పరమైన సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేటలో మీడియా మిత్రులతో మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఓట్ల లెక్కింపు ప్రక్రియను జిల్లా పోలీసు సిబ్బంది అధికారుల సమిష్టి కార్యాచరణతో ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తి చేయడం చేయగలిగామన్నారు. సమస్యాత్మక గ్రామాలు, ప్రాంతాలలో పోలీస్ పికెట్లు, చెక్ పోస్టులు లను మరికొన్ని రోజులు పాటు కొనసాగిస్తామన్నారు. విజిబుల్ పోలీసింగ్ ను పెంచి పబ్లిక్ న్యూసెన్స్ ను తగ్గించాలని ముఖ్య ఉద్దేశంతో ప్రస్తుతం ఒక ప్రణాళికాబద్ధంగా జిల్లా పోలీసు యంత్రాంగం పని చేస్తున్నామన్నారు. సరిహద్దు చెక్ పోస్టులను మరింత బలోపేతం చేసి, గంజాయి వంటి నిషేధిత వస్తువుల అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపి, పవిత్రమైన తిరుపతి జిల్లాలో మత్తు పదార్థాల అవశేషాలు లేకుండా చేస్తామన్నారు. తడ సరిహద్దు చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీలు చేసి, విధులలో ఉన్న సిబ్బందిని అప్రమత్తం చేశారు. చెక్ పోస్ట్ వద్ద ఉన్న మౌలిక సదుపాయాలను పరిశీలించి, అవసరమైన సదుపాయాలను కల్పించాలని తడ ఎస్సై ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు వెంకటాద్రి ఎస్సై, శ్రీనివాసరెడ్డి నాయుడుపేట, నాయుడుపేట సబ్ డివిజన్ సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వర్షాకాలం జాగ్రత్తలపై టీటీడీ ఈవో సమీక్ష

విశాలాంధ్ర – తిరుమల :రానున్న వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై టీటీడీ ఈవో జె.శ్యామలరావు గురువారం సాయంత్రం ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించారు. తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో ఈ సమీక్ష జరిగింది. ఇందులో భాగంగా 1996, 2004, 2005, 2015, ఇటీవల 2021 సంవత్సరాల్లో కురిసిన భారీ వర్షాలకు బండరాళ్లు కూలి దెబ్బతిన్న రెండో ఘాట్ రోడ్డును ఎలా పునరుద్ధరించారో అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈవోకు వివరించారు. అనంతరం తిరుపతిలోని కళ్యాణి డ్యాంతో పాటు, తిరుమలలో భక్తులకు ప్రధాన నీటి వనరులైన ఐదు డ్యాములు గురించి కూడా ఆయనకు వివరించారు. భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ రూపొందించాలని ఇంజినీరింగ్ అధికారులను ఈఓ ఆదేశించారు. అనంతరం కొనుగోళ్ళు, గిడ్డంగుల శాఖలపై కూడా ఈఓ సమీక్షించారు. సమీక్షా సమావేశాల్లో జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సిఈ నాగేశ్వరరావు, ఎస్ఈ2 జగదీశ్వర్‌రెడ్డి, ఈఈలు సురేంద్రనాథ్‌రెడ్డి, శ్రీహరి, డీఈ ఎలక్ట్రికల్ రవిశంకర్‌రెడ్డి, జీఎం (కొనుగోలు) మురళీకృష్ణ, వేర్హౌజ్ డిప్యూటీ ఈవో శ పద్మావతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నారాయణగిరి ఉద్యానవనాల్లో క్యూ లైన్లను పరిశీలించిన టీటీడీ ఈవో

- పారిశుద్ధ్యం సరిగా లేనందుకు సంబంధిత అధికారికి షోకాజ్ నోటీసు జారీ - టీటీడీ ఈవో

విశాలాంధ్ర -తిరుపతి: జె.శ్యామలరావు అధికారులతో కలిసి గురువారం నారాయణగిరి షెడ్ల వద్ద వివిధ క్యూ లైన్లను పరిశీలించారు. ఇందులో భాగంగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌కు వెళ్లే సర్వ దర్శనం, స్లాటెడ్ సర్వ దర్శనం, ప్రత్యేక ప్రవేశ దర్శనం క్యూ లైన్లను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనం కల్పించేందుకు ఇంజినీరింగ్, విజిలెన్స్ అధికారులకు పలు సూచనలు చేశారు. నారాయణగిరి షెడ్లలోని క్యూలైన్ల పరిశీలనలో భాగంగా సరైన పారిశుద్ధ్య చర్యలు లేకపోవడంతో సంబంధిత అధికారికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. ఈవో వెంట జేఈఓలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, సిఈ నాగేశ్వరరావు, ఎస్ఈ2 జగదీశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

స్విమ్స్- బ్లడ్ బ్యాంకు విభాగం వారి ఆధ్వర్యంలో స్వచ్ఛంధ రక్తదాన శిబిరం విజయవంతం

విశాలాంధ్ర – తిరుపతి : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) బ్లడ్ బ్యాంక్ విభాగం ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ తిరుపతి, నందు గురువారం ఉదయం 10.00 గం.లకు స్వచ్ఛంద రక్తదాన శిబిరం ను విజయవంతం నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియజేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగి దివంగత నేత జాతీయ స్థాయి నాయకులు కీ.శే.తారకనాథ్ 20వ వర్థంతి సందర్భంగా నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం ను స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి. కుమార్ ప్రారంభించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్.బి.ఐ) నిర్వాహకులు రక్తదాన శిబిరం ను నిర్వహించుటకు అంగీకరించిన స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి.కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పై స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని స్విమ్ బ్లడ్ బ్యాంక్ విభాగాధిపతి డా.శ్రీధర బాబు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. బ్లడ్ బ్యాంక్ వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పాల్గొని 104 మందికి బ్లడ్ గ్రూపింగ్ పరీక్షలు నిర్వహించగా 81 మంది వ్యక్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డా.సురేష్ బాబు, డా.ప్రవీణ్, డా.ప్రశాంత్, టెక్నీషియన్ ఆర్.ఇ.పురుషోత్తం రెడ్డి. నర్సింగ్ సిబ్బంది, స్టూడెంట్స్ తో పాటు నిర్వాహకులు కె.వి.ఎస్.ఎన్. మూర్తి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ, ఎస్.బి. ఐ యూనియన్ అమరవతి సర్కిల్, తిరుపతి. వి.వి.ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్, కె. గిరిధర్, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ, ఎం.వి.రాజు, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ మరియు జి. లేఖ మీనన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ . ఎ.ఓ. తిరుపతి శాఖ, తదితరులు పాల్గొన్నారు.

యూజీసీ నెట్ ప్రశ్నపత్రాలు లీకేజీ చేసిన వారిపై

కఠిన చర్యలు తీసుకోవాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర – తిరుపతి : అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో యు జి సి నెట్,నీట్ ప్రశ్నపత్రాలు లీకేజీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానంతరం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి చలపతి మాట్లాడుతూ దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహిస్తున్నటువంటి నెట్ పరీక్ష లీకేజ్ అవడంపై మండిపడ్డారు కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చినటువంటి బిజెపి ప్రభుత్వం, నరేంద్ర మోడీ యుద్ధాలను ఆపే మోదీ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలను ఎందుకు ఆపడం లేదని వారు ప్రశ్నించారు. నీట్, యూజీసీ నెట్ పరీక్షల, లీకేజీ వ్యవహారంపై విద్యార్థుల భవిష్యత్తు ఆందోళనకరంగా మారిందని వారు మాట్లాడారు. పేద, బడుగు, బలహీన, వర్గాల విద్యార్థులు ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి నెట్ పరీక్ష రాస్తే వారి జీవితాలు గాఢాంధకారంలోకి వెళ్ళాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నెట్ పరీక్ష పత్రాన్ని లీకేజ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉండే విశ్వవిద్యాలయాల్లో ఉండే విద్యార్థులను సమీకరించి పార్లమెంట్ ముట్టడికి శ్రీకారం చుడతామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి సాయి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చిన్న ,ఉదయ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా, అధ్యక్ష కార్యదర్శులు నవీన్, ప్రవీణ్ ఏఐఎస్ఎఫ్ ఎస్వీ యూనివర్సిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, చంద్ర నాయక్, సురేష్ నాయక్ , బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు తిరుమలేష్ అలాగే విద్యార్థులు మద్దతు తెలియజేయడం జరిగింది.

చినుకు పడితే పరికిదొన రోడ్డు చెత్తడే

విశాలాంధ్ర – చౌడేపల్లి : చినుకు పడితే పరికిదొన మార్గంలో చిత్తడి మయమైన రోడ్లు దర్శనమిస్తున్నాయి దీనివల్ల స్థానికులతో పాటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు పట్టణ శివారు ప్రాంతంలోని సంత గేటుకు కోత వేట దూరంలో రోడ్డు గుంతలమైమయి ఉండడంతో కొద్దిపాటి వర్షం పడితేనే గుంతలు నుండి చుట్టుపక్కల ఉన్న ప్రజలు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు పంచాయతీ కేంద్రం ఆమినిగుంట తెల్ల నీళ్లపల్లి గడ్డం వారి పల్లి తదితర ప్రాంతాల నుంచి విద్యార్థులు చౌడేపల్లికి వస్తుంటారు వారు వచ్చే మార్గంలో రోడ్డు ఈ దుస్థితిలో ఉండడంతో విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకుని రోడ్డుపై నీరు నిలువ ఉండకుండా గుంతలమైన రోడ్డు మరమ్మత్తు చేయించే చర్యలు తీసుకోవాలని స్థానికులు వాహనదారులు కోరుతున్నారు.